10 2312

స్థాపితము 1926 రిజిష్టర్ నెం. ఎ- 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి 16 సంచిక 128 * హైదరాబాద్ 16-5-1963 గురువారము * 1 పేజీలు 7 నయాపైసలు

దుర్గాపూర్‌లో అలాయి ఉక్కుకర్మాగారం

జపాన్ రాయబారి గ్రునీకరణ

కలకత్తా, మే 15

భారత ప్రభుత్వంతో కలసి దుర్గాపూర్‌లో ఒక అలాయి ఉక్కుకర్మాగారాన్ని జపాన్ ప్రభుత్వం నిర్మించ నలుస్తున్నట్లు జపాన్ రాయబారి డా॥ కె. మట్సుమైరా నేడు ప్రకటించారు.

అయన భూటాన్ చెప్పు ఇక్కడ ఆగారు. భూటాన్ ప్రభుత్వాధ్యక్షుని మట్సుమైరా భూటాన్ పర్యటనకు వెళ్తున్నారు.

ఎచ్. ఎస్. సి. పరీక్షలకై ప్రత్యేక సౌకర్యం

హైదరాబాదు, మే 15: 15యేండ్లు పూర్తి అయినవారికలు హైస్కూళ్ళలో చదువకుండానే స్కూలుఫైనల్ పరీక్షలకు ప్రయివేటుగా హాజరు కావడానికి అనుమతిస్తూ రాష్ట్రప్రభుత్వం నిన్న ఒక గెజెట్‌లో ఒక ప్రకటన చేసింది. దీనిదృష్ట్యా మార్చి, ఆక్టోబరులనాటికి 15యేండ్లనిండిన బాలికలు స్కూళ్ళకు వెళ్లకుండానే యీ పరీక్షలకు హాజరు కావచ్చు. అదే స్కూలు ఫైనల్ పరీక్షలకు ప్రయివేటుగా చదువుతే అభ్యర్థినులు (విద్యార్థినులు) స్కూలు హెడ్మాస్టర్లనుంచి అర్హతలను సూచించే సర్టిఫికెట్లను తీసుకోవలసి వుంటుంది.

కాశ్మీర్‌పై క్రొత్త ప్రతిపాదనల పరిశీలన

వరంగల్లు, నల్లగొండల్లో శ్రీసంజీవయ్యకుఅఖండసన్మానం

ఖమ్మం, మే 15

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్యకు, కేంద్ర సంక్షేమ శ్రీ కొత్త రఘురామయ్యకు, పి.సి.సి. అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యకు వరంగల్, నల్లగొండజిల్లాలలో ప్రతిచోటా ప్రజలు అఖండ స్వాగతమిచ్చారు. పెక్కుసన్మాన పత్రాలు సమర్పించారు. నాయకులు అనేక బహిరంగసభలలో ప్రసంగించారు. దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితిని కూలంకషంగా వివరిస్తూ, కర్తవ్యబోధన చేశారు. దేశరక్షణకు నడుం బిగించాలని ఉద్బోధించారు.

ఖమ్మంలో కాంగ్రెసు అధ్యక్షులు శ్రీదామోదరం సంజీవయ్యకు, కేంద్ర రక్షణోత్పత్తిశాఖ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్యకు అఖండ స్వాగతమియబడినది.

వారు వరంగల్, మెదక్ పర్యటన పూర్తి చేసుకున్నారు.

ఖమ్మంలో ఏర్పాటు చేసిన ఒకబహిరంగసభలో ఉపన్యసించిన అనంతరం, వారు సూర్యాపేటకుబయలుదేరి వెళ్ళినారు.

మే 12వ తేదీన అశేషప్రజ హాజరయిన ఒక బహిరంగ సభలో శ్రీయుతులు సంజీవయ్య, రఘురామయ్య, సభాధ్యక్షులు శ్రీ వి.వి.రాజు ప్రసంగించారు.

భారత భూభాగంపై దురాక్రమణ జరపడానికి చైనా-ఇండియాలోని కమ్యూనిస్టు పార్టీపై ఆధారపడి ఉండిందనీ, అయితే పరిస్థితులు మారి భూపాన్ని ఖాళీచాయని శ్రీ సంజీవయ్య నుడివారు.

ఈ సందర్భములో శ్రీ వి.వి. రాజు ప్రసంగిస్తూ, స్వాతంత్ర్యోద్యమములో పాల్గొన్న వరంగల్ పట్టణాన్ని, జిల్లాను అభినందించారు.

దేశంలో విస్తృతమవుతున్న కులవిచ్ఛిన్నము, గ్రూపుల విషయాన్ని కొత్త రఘురామయ్య తమ ఉపన్యాసంలో పేర్కొన్నారు. ఏ విధంగా చైనాసరే యీ రోగాలను నిర్మూలించాలని ఆయన అన్నారు.

నల్లదొరలను తొలగించాలి

ప్రజాస్వామ్యంలో కులానికి తావు లేదన్నారాయన. నల్లదొరలు వెళ్ళిపోయిన అనంతరం, పరిపాలన సాగించడానికి తాము నిర్ణయించుకుంటున్న "నల్లదొరల"ను తొలగించాలని శ్రీ రఘురామయ్య అన్నారు. మన దేశములో కులవర్గ ద్వేషాలను రేకెత్తిస్తున్న కక్షలను జాగ్రత్త పరిహరించాలనీ, అలాంటివారు ఎంతటివారైనా ఆయన అన్నారు.

వరంగల్ చరిత్రాత్మకమైన నగరమనీ దానికో మహత్తరమైన చరిత్ర ఉందనీ శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అన్నారు. ప్రజలు అప్రమత్తులై ఉండాలని ఆయన ఉద్బోధించారు. యిట్టి సందర్భములో ముఖ్యంగా యువకులు ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భారత జవాన్లకు ఆయనివారు అర్పించారు. చైనా ముక్కలను తరిమికొట్టడుకు జీవితాన్ని దీక్షతో త్యాగంచేసిన మేజర్ షైతాన్ సింగ్‌ను ఆయన పేర్కొన్నారు.

వివిధ కాంగ్రెస్ సంస్థల తరఫున ఉభయ నాయకులకు సన్మానపత్రాలు సమర్పించ బడ్డాయి.

శ్రీ సంజీవయ్య, రఘురామయ్య, బ్రహ్మయ్యలను వరంగల్ పట్టణ పౌర పాలక సంఘం పౌరసన్మానము సమర్పించి ది.

సన్మాన సంఘం సభ్యుడు ఇంజనీర్ చలపతిరావు మాట్లాడుతూ వరంగల్‌లో ఈ నాయకులకు ఇచ్చిన ఘన సన్మానం ప్రజలలో కాంగ్రెసుకు గల ప్రాబల్యానికి ప్రత్యక్ష నిదర్శనమన్నారు.

నేటి సమస్యలు తరుణంలో కార్మికులు కాంగ్రెసుకు అండగా నిలవాలనీ, ప్రధాని నెహ్రూకు ఉక్కుబలమివ్వాలనీ ఆయన అన్నారు.

నరిపేడ

మన పవిత్ర భూభాగములోనికి చైనా ప్రవేశించడానికి అనుమతి ఇస్తే ఇండియా విశాలమైన అరుబయలు పొలంగా మారగలదని కాంగ్రెస్ అధ్యక్షులు ఇక్కడ అన్నారు. గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. ఇండియా ప్రజాస్వామిక దేశమనీ, ప్రభుత్వాన్ని బహిరంగముగా విమర్శించవచ్చనీ, ఈ వ్యక్తిగత స్వాతంత్ర్యము చైనా పరిపాలనలో మృగ్యమనీ అన్నారు.

రజాకార్ పరిపాలన కాలాన్ని శ్రీ రఘురామయ్య ప్రస్తావిస్తూ, చైనా దేశానికి, ప్రజానీకానికి అత్యంత ప్రమాదకరమని అన్నారు. చైనాలో సుఖార్డముగా నియంతృత్వ పరిపాలన కొనసాగుతున్నదనీ, ఈ దేశంలో ప్రజలు అనుభవిస్తున్న స్వాతంత్ర్యము అక్కడ లేదనీ అన్నారు. శ్రీ వి.వి. రాజు మాట్లాడుతూ కమ్యూనిస్టులు రెండోతీయ్యని మాటలు నమ్మరాదనీ, చైనా వారికన్న భారత కమ్యూనిస్టులే ఎక్కువ ప్రమాదకారులని అన్నారు.

(వివరాలకు చూడుడు.)

శీతల పానీయం త్రాగి 10 మంది మృతి

జైపూర్, మే 15

అజ్మీర్‌కు సమీపంలో గల కిషన్‌గర్ వద్ద మే 12వ తేదీ జాత్రి శీతల పానీయాన్ని త్రాగి చనిపోయారు.

కిషన్‌గర్‌లో గల చేనేత ఫ్యాక్టరీవద్ద 18మంది ప్రయాణీకులు ఈ శీతల పానీయాన్ని తయారు చేశారని పంచదార అనుకొని పొరపాటున దానిలో సోడియం సైనైడ్‌ను కలిపారని తెలుస్తున్నది. ఈ పానీయాన్ని త్రాగగానే వారంతా స్పృహ తప్పి పడిపోయారు. వీరిలో 8 మంది వెంటనే చనిపోయారు. మిగతా వారు ఆస్పత్రిలో చేర్చబడిన తర్వాత ఇద్దరు చనిపోయారు.

.....

ఫ్లాష్ పబ్లికేషన్స్ కేసు

హైదరాబాద్, మే 15

ఆరవ నగర మేజిస్ట్రేటు ఐ. రామ్ నారాయణ రెడ్డి ఫ్లాష్ పబ్లికేషన్స్ కేసు విచారణను మే 17వ తేదీకి వాయిదా వేశారు. నేడు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి. రామచంద్రరావు ఈ కేసును ముక్తసరిగా సమర్పించగా విన్నారు. 17వ తేదిన నిందితులను ఇ. వి. పద్మనాభన్, అహ్మద్ మొహియుద్దీన్, సుదర్శన్ ప్రింటింగ్ ప్రెస్ మేనేజర్ వెంకటయ్యల వాంగ్మూలాలు రికార్డు చేయబడునని.

"కెనాఫ్"

జనుముకు బదులుగా వాడదగిననార మొక్క

కొలంబో, మే 15

శాస్త్రీయ పారిశ్రామిక పరిశోధనల సింహళ సంస్థ వారు జనపనార వస్తువులకుగాను ముడిజనుముకు బదులు "కెనాఫ్" అను ఒక కొత్త మొక్క నుండి వచ్చే నారనుపయోగించడం శ్రేష్ఠమని కనుగొన్నారు. కెనాఫ్‌తో చేసిన వస్తువులు జనుముతో చేసిన వస్తువుల కన్న అందంగా మన్నికగలిగి ఉంటాయట.

కెనాఫ్ మొక్కల్ని హళ ప్రభుత్వం ప్రయోగపూర్వకంగా పెంచుతున్నది. ఇది నాల్గు నెలల్లో చేతికి వచ్చే పంట అనీ వరి తర్వాత కెనాఫ్ వేసి మళ్ళీ వరి వేయవచ్చుననీ తెలుపబడుతున్నది. మెట్ట భూముల్లోను ఎత్తు ప్రదేశాల్లోను ఈ కెనాఫ్‌ను పెంచవచ్చునట.

ప్రతిపటా సింహళ దేశం 10 మిలియన్ రూపాయల నిలువగల జనపనార బస్తాలను దిగుమతి చేసుకుంటున్నది. సింహళంలోనే కెనాఫ్‌ను ఎక్కువ విస్తీర్ణంలో పెంచి కెనాఫ్‌నుండి జనపనార సంచులను తయారుచేసే ఫ్యాక్టరీని నెడితే యీ దిగుమతుల అవసరం ఉండబోదని కూడా ఆలోచించబడుతున్నది.

జనపనార సంచుల తయారీకి ఫ్యాక్టరీని పెట్టి తగినంత కెనాఫ్ లభించే దాకా ముడిజనుము దిగుమతి చేసుకున్నప్పటికీ సింహళానికి 40శాతం విదేశీద్రవ్య వ్యయం తగ్గగలదట.

నేపాల్‌లో జనపనార, ప్రత్తి పరిశ్రమలు

కరాచి, మే 15

పాకిస్తాన్ నిపుణులు పారిశ్రామిక పేత్తలు నేపాలులో జనపనారమరియు ప్రత్తివస్త్రాల పరిశ్రమల స్థాపించాలని నేపాల్ ప్రభుత్వం ఆసక్తి చూపుతున్నటుల నేపాల్ ఆర్థికమంత్రి సూర్య బహద్దూర్ థాపా తెలిపారు. రేడియో పాకిస్తాన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో నేపాల్ స్వదేశంలో జనపనార సరుకుల ఉత్పత్తి చేయదలుస్తున్నదని ఈ పరిశ్రమల స్థాపనకు పాకిస్తాన్ పారిశ్రామిక వేత్తలు తోడ్పడాలని కోరారు.

సిందోలుగ్రామంలో అగ్ని ప్రమాదం

15కోట్ల ఆస్తినష్టం

(గోలకొండపత్రిక విలేఖరి)

జోగిపేట, మే 15

అందోలుతాలూకా సిందోలుగ్రామములో యీనెల 9వ తేదీన అగ్ని ప్రమాదం జరిగి 25 గృహములు కాలిపోయి దాదాపు 28కుటుంబాలు నిరాశ్రయమైనవనీ 15 వేలఆస్తి నష్టం జరిగినదనీ తెలుస్తున్నది.

ఒక కుమ్మరి కుమ్మరివాములో నిప్పువేసి కాలుస్తున్న ప్పుడు గాడ్పు నకునిప్పు ఎగిరి పూరి ఇంటిపై పడగా ఒకటికొకటి రగుల్కొని ఈ ప్రమాదం సంభవించినదట.

పంచాయతీకమేటి అధ్యక్షులు శ్రీ సంగారెడ్డి సహాయమునర్థిస్తూ గ్రామపు అధికారులకు ఈ ప్రమాదం విషయము తెలియజేశారు.

జోగిపేటపట్టణంలో మూడు అగ్ని నిర్వాపక కేంద్రమును స్థాపించవలసిన ముఖ్యఅవసరం. యీ పట్టణం తాలూకా కేంద్రమే గాకుండా వ్యాపారంలో మెదకుజిల్లాలో ప్రసిద్ధి గాంచిన నగరం. ఇప్పటివరకు ఈ పట్టణ పరిసర గ్రామాలలో అగ్నిప్రమాదములు అధికం జరిగి అపార నష్టం కలిగిన విషయం సర్వులకు విదితమే.

ప్రధాని శ్రీ నెహ్రూ

న్యూఢిల్లీ, మే 15

ప్రధాని నెహ్రూ మే 22 వరకు భారత రాజధానిలోనే ఉండి గోవాలో మూడులోలు పర్యటనకు వెళ్లుతారు. వారు జెమురాసులో విశ్రాంతి వెళ్ళరు.

నేడితో ఢిల్లీ చర్చలు పూర్తి

సమాలోచనల అనంతరం ఉభయ ప్రతినిధి వర్గాల నాయకుల వివరణ

న్యూఢిల్లీ, మే 15

కాశ్మీరు తదితర సమస్యల పరిష్కారం నిమిత్తం ఇండియా, పాకిస్తాను ప్రతినిధివర్గాలమధ్య ఆరవదఫా చర్చలు ఈ ఉదయము రాష్ట్రపతిభవన్‌లో ప్రారంభమైనాయి. ఉదయపు చర్చలు గంటసేపు కొనసాగిన అనంతరం తిరిగి సాయంత్రం సమావేశం 80 నిముషాల సేపు జరిగింది. ఈసంప్రదింపులు రేపటితో ముగుస్తాయి.

ఉదయం చర్చల్లో 75 నిముషాల పాటు ఉభయ ప్రతినిధివర్గాల నాయకులు సర్దార్ స్వర్ణసింగ్ (ఇండియా), జడ్. ఏ. భూటో (పాకిస్తాన్) లకు ఇద్దరేసి అధికారులు సహాయకులుగా హాజరైనారు. ఆ తరువాత సింగ్, భూటోలు యిరువురూ పదిహేను నిమిషాలపాటు ఏకాంతంగా చర్చలు కొనసాగించారు.

తిరిగి సాయంత్రం 5 గంటలకు ఈ చర్చలు కొనసాగినవి.

రాష్ట్రపతిభవన్‌లో ఉదయపు చర్చలు ముగిసుకొని బైటికిరాగానే సర్దార్ స్వర్ణసింగ్‌ను విలేఖరులు ప్రశ్నించగా తిరిగి సాయంత్రం కలుసుకోబోతున్నామనిచెప్పి వేరే చెప్పవలసింది లేదన్నారు.

కొత్త ప్రతిపాదన ఏమైనా పరిశీలింపబడుతున్నదా అన్న ప్రశ్నకు సర్దార్ స్వర్ణసింగ్ "కొత్త ప్రతిపాదనలు కూడా పరిశీలింపబడుతున్నాయి" అని జవాబిచ్చారు. ఉభయులూ ఏకాంతముగా ఎంతసేపు చర్చించారని ఒకరు ప్రశ్నించగా "గడియారాలు చూసుకోలేదు" అని సర్దార్ స్వర్ణసింగ్ అన్నారు. ఒకసలహాదారు వెంటనే "పదిహేను నిమిషాలు" అని జవాబిచ్చారు. "అప్పుడు ఎంతగొప్ప పనులనగానీ ఆ వ్యవధిలో సంభవించుచున్నవచ్చు" అని పాక్ ప్రతినిధివర్గ నాయకుడు భూటో వ్యాఖ్యానించారు.

భారత ప్రతినిధివర్గం తరఫున కామన్వెల్తు కార్యదర్శి శ్రీ గుండెవియా, పాకిస్తాన్‌లోని హైకమీషనర్ శ్రీ జి. పార్థసారథి సలహాదారులుగా చర్చల్లో పాల్గొన్నారు. పాక్ ప్రతినిధివర్గంవెంట విదేశాంగశాఖ కార్యదర్శి జనరల్ షఫీకత్, ఇండియాలోని హైకమిషనర్ "ఆగాహిలారి"లు సలహాదారులుగా వ్యవహరించారు.

పాకిస్తాన్ ప్రతినిధివర్గంలోముసుపు ప్రకటించినంతమంది లేరు. బ్రిగేడియర్ బిల్‌గ్రామి, పశ్చిమ పాకిస్తాన్ జల విద్యుద్ధారవృద్ధిసంస్థ అధ్యక్షుడు గులాం ఇషాక్‌లు ఈ ప్రతినిధివర్గంతో రాలేదు.

రాష్ట్రపతిభవన్ వెలుపలిద్వారం సమీపాన ఒకేబక్క హిందూమహాసభ కార్యకర్త ఒకచెట్టుక్రింద కూర్చొని యీ చర్చలకు వ్యతిరేకతను ప్రదర్శించారు. "దురాక్రమణపరునితో చర్చలు వద్దు" అని వ్రాయబడిన అట్టనుకూడా ఆయన ప్రదర్శించారు.

మధ్యాహ్నం సంప్రదింపులు

కేవలం మధ్యాహ్నం జరిగిన ఇండో-పాక్ చర్చలు 80 నిముషాల సమయాన్ని తీసుకున్నాయి. పత్రికా ప్రతినిధులు భూటోను కలుసుకోగా తాము రేపు సాయంత్రం పాకిస్తాన్ వెళ్ళిపోతున్నామన్నారు. మీ కార్యక్రమంలో ఏమైనా మార్పు వచ్చిందాఅని అడుగగా అవును కొద్ది మార్పు అని చెప్పారు. రేపటితో చర్చిస్తున్న సంప్రదింపులు పూర్తిఅవుతాయన్నారు.

మళ్ళీ ఈ సంప్రదింపులు జరుగుతాయా? అన్న ప్రశ్నకు రేపు సమావేశమవుతున్నామని ఈ ప్రశ్నకు రేపు సమాధానం చెప్పేస్థితిలో ఉంటామని భూటో అన్నారు.

భూటో నేటి సంప్రదింపులందు ఈ చర్చలలో మూడవపక్షం సహాయాన్ని తీసుకోవలసి ప్రసక్తి రాలేదని అట్టి ప్రతిపాదన పరిశీలనకు పెట్టబడలేదని తెలిపారు.

పత్రికా ప్రతినిధులు వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ కాశ్మీర్ సమస్య యోగ్యతా యోగ్యతలపైనే ఇంకా చర్చిస్తున్నామన్నారు. భూటోను పత్రికా ప్రతినిధులు కలసినప్పుడు సర్దార్ స్వర్ణసింగ్ లేరు.

సర్దార్ స్వర్ణసింగ్ భారతదేశము మరోమారు పాకిస్తాన్‌కు నిర్యుద్ధ ప్రతిపాదనను చేసిందని కాశ్మీరు సమస్యాపరిష్కారానికి భారతదేశము యుద్ధానికి ధిగబోదని శాంతియుత పద్ధతులద్వారానే దీనిని పరిష్కరింపగలదని నేటిసంప్రదింపులలో వివరించారని తెలుస్తున్నది.

నిర్యుద్ధ ఒప్పందమంటే కాశ్మీరు సమస్యను ఎల్లకాలం ఘనీభవింపచేయడమని అర్థంకాదని గూడా వీరు పాకిస్తాన్ ప్రతినిధి వర్గానికి స్పష్టం చేశారట. కాశ్మీర్ ప్రస్తుత స్థితి ఉభయదేశాలు ఈ సమస్యపై ఒక అంగీకారానికి రావడానికి ఆటంకము కాదని గూడా తెలిపారు.

పాకు ప్రతినిధివర్గ నాయకుడు కాశ్మీరు సమస్య అపరిష్కృతముగా ఉన్న ఈ స్థితిలో నిర్యుద్ధ ఒప్పందము పొసగదన్న తమ ప్రభుత్వ అభిప్రాయాన్ని పునరుద్ఘాటించారట. కరాచీలో ఇంతకు క్రితం సంప్రదింపులు జరిగినప్పుడు కాశ్మీరు లోయను అంతర్జాతీయపర్యవేక్షణలోకి తెచ్చాలన్న ప్రతినాదనను భూటో చేశాడట. నేటి సంప్రదింపులలో ఈ ప్రతిపాదనను మరికొంత విపరిస్తూ కాశ్మీరు లోయనుండి భారత సైన్యము ఉపసంహరింపబడి కాశ్మీరు ప్రజల అభిప్రాయాలను గ్రహించేందుకు వీలుగా అంతర్జాతీయ అజమాయిషీ ఆధ్వర్యాలికంగా యీ లోయన్ని ఉండాలని వీరు కోరారట. దీనిపై ఇది మరొక రూపములో ప్లెబిసైట్ ప్రతిపాదనను పునరుద్ధరించడమేనని భారత ప్రతినిధి అన్నారని తెలుస్తున్నది.

మాస్కోలో జులై 5 నుండి రష్యా, చైనా చర్చలు

ప్యారిస్, మే 15

రష్యా, చైనాలమధ్య పెరిగిన విభేదాలను పరిష్కరించుకొనే తలంపుపై చైనా కమ్యూనిస్టు పార్టీ రష్యా కమ్యూనిస్టు పార్టీల ప్రముఖులు మాస్కోలో జులై 5 నుండి చర్చలు ప్రారంభిస్తారు.

ఈవార్తను నవచైనా వార్తా సంస్థ విడుదలచేసినట్లు యిక్కడ రేడియో ప్రసారద్వారా తెలుసుకోవ బడింది.

జులై 5 తేదీని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ యే సూచించినట్లు నవచైనా వార్తా సంస్థ తెలిపింది. ఈ సూచనను చైనా కమ్యూనిస్టు పార్టీ ఆమోదించినదట.

చైనా కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు ఒక ప్రతినిధివర్గాన్ని మాస్కోకు పంపడానికి అంగీకరించి ఉంది.

డాక్టర్ రఘువీర అంత్య క్రియలు

న్యూఢిల్లీ, మే 15

భారతీయ జనసంఘ అధ్యక్షులు డాక్టర్ రఘువీర భౌతిక కాయానికి నేడు యమునానది ఒడ్డున వేద మంత్రాల పఠనంతో అగ్ని సంస్కారము జరిగింది. ఈ కర్మకాండను ఆతని కుమారుడు డాక్టర్ లోకేశ్ జరిపాడు.

.....

ఫ్రాన్స్‌నుండి మూడు జెట్ విమానాలు

ఇండియన్ ఎయిర్‌లైన్సు కార్పొరేషన్ కొనుగోలు

బొంబాయి, మే 15

ట్రంకు రూట్లపైన విమానయాన సౌకర్యాల్ని అభివృద్ధిపరిచే నిమిత్తం ఇండియన్ ఏర్‌లైన్స్ కార్పొరేషన్ వారు యీ సంవత్సరాంతంలోగా ఫ్రాన్స్‌నుండి మూడు కారవెల్ జెట్ విమానాల్ని కొనదలిచారు.

నాసిక్, బొంబాయి నగరాలలో రెండుదినాలు పర్యటించిన కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ జగజీవనరాం యీ కొనుగోలుకై కార్పొరేషన్‌కు అనుమతి ఇవ్వబడినట్లు తెలియజేశారు. నేటి ఉదయం ఆయన ఢిల్లీ వెళ్ళిపోయారు.

కారవెల్ జెట్ విమానాల సాంకేతిక విశేషాలను అవగాహన చేసుకొనేందుకు త్వరలో ఐ. ఏ. ఎస్ అధికార బృందం ఒకటి ఫ్రాన్స్‌కు వెళ్ళుతుంది.

ఈ విమానాల కొనుగోలు ఖరీదు మొత్తాన్ని మూడో ప్రణాళికకై ఫ్రాన్స్ భారత దేశానికి యవ్వడలిచిన పరపతి మొత్తంలో చెల్లిస్తామని శ్రీ జగజీవనరాం చెప్పారు.

బ్రిక్ బ్రాండ్ సంస్థ యజమానులతో ఒప్పందం

హైదరాబాదు, మే 15

ఘటకేసర్‌లోని బ్రిక్ బ్రాండ్ ఇండియా లిమిటెడ్ సంస్థలో పనిచేయు కార్మికుల డిమాండ్లు, యిబ్బందులు పరిష్కరించే విషయంలో సంస్థ యజమానులు, కార్మికులమధ్య నిన్న ఒక ఒప్పందం కుదిరినదని బ్రిక్ బ్రాండ్ సంస్థ కార్మికసంఘ ప్రధానకార్యదర్శి శ్రీ వి.సత్యయ్య యీ పంచర్యలలో చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్మికుల పాత్రివిధక జీతాలు, ఇ.ఎ.బోనస్ విషయంలో ఒప్పందం కుదిరినదని జీతాలు ఇ.ఎ.లు యిదివరకు 1962 జులై 1వ తేదీకి ముందునుంచి అమలుజరుపాలన్న నిర్ణయం చేసుకోబడినదని తెలిపారు. ఈ ఒప్పందం ఉభయ వర్గాలకు సంతృప్తి కలిగిస్తుందని వర్ణిస్తుంది.

మరో 353మంది భారత యుద్ధఖైదీల అప్పగింత

న్యూఢిల్లీ, మే 15

మరో 353మంది భారత యుద్ధఖైదీలు చైనా నేడు బుమ్‌లావద్ద భారతరెడ్ క్రాస్ సంస్థకు అప్పగించింది. ఒక యుద్ధఖైదీశవాన్నిగూడా చైనీయులు అప్పగించారు. భారత రెడ్ క్రాస్ సంస్థకు నేడు అప్పగించబడిన వారిలో 5 మంది అధికారులు 14గురు జూనియర్ కమిషనుడు అధికారులు 278 మంది ఇతర హోదాలవారు ఉన్నారు.

.....

గార్డెన్ కూపర్ రోడ్ యాత్ర

కేప్ కానవరాల్, మే 15

ఆస్ట్రోనాట్ గార్డన్ కూపర్ నేడు రోదసి లోనికి వదల బడినాడు. ఈతని ఫ్లేట్ 7 ఫ్యాక్టల్ సరియైన రీతిలో రోదసి భ్రమణానికి వదల బడింది. ఇది భూమి చుట్టూ 22 మార్లు తిరుగగలదు.

95 అడుగుల అట్లాస్ బూస్టర్ రాకెట్ ద్వారా ఈ క్యాప్సుల్ రోదసి లోనికి వదల బడింది. కూపర్ భూమికి సూరు మైళ్ల ఎత్తు కక్ష్యలోకి వెళ్లాడు. ఈ ఎత్తు ఇంకా 164 మైళ్ళకు పెరగవచ్చును. గంటకు 17544 మైళ్ళ వేగముతో 88.7 నిముషాల కొకమారు ఈతని క్యాప్సుల్ 22మార్లు ఒకటిన్నర రోజుల్లో భూమిని చుట్టుతుంది.

.....

కోహినూర్ గ్లాస్ ఫ్యాక్టరీ కార్మికుల బోనస్ క్లెయిము త్రోసివేత

హైదరాబాద్, మే 15

1959 జులై 20న కోహినూర్ గ్లాస్ ఫ్యాక్టరీ యజమానులు సిబ్బంది మధ్య జరిగిన ఒప్పందం దృష్ట్యా 1961-62లో తమకు బోనస్ రావాలని ఫ్యాక్టరీ పని వారు చేసిన క్లెయిమును త్రోసి పుచ్చుతూ హైదరాబాదు లేబర్ కోర్టు జడ్జి శ్రీ డి. గోవింద రాజులు నాయుడు తీర్పు చెప్పారు.

ఈ వివాదంలో ఉభయ వర్గాలు యెవరి భర్చులను వారు భరించాలని తీర్పులో పేర్కొన్నారాయన.

కోహినూర్ గ్లాస్ ఫ్యాక్టరీ పని వారు 1961-62లో బోనస్ తీసుకొనుటకు తమకు గల హక్కును తెలుపుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించ బడిన అనంతరం లేబర్ కోర్టు యీ అవార్డును యిచ్చింది.

.....

ఉస్మానియా యూనివర్సిటీ

బి. ఇ. 2/4 పరీక్షల ఫలితాలు మే 17వ తేదీ పత్రికలలో ప్రచురించబడుతాయి.

ఆరు లక్షల ఖర్చుతో ఆంధ్ర మహిళా సభ భవనాలు

ఈ నెల 17 న భారత ఉప రాష్ట్రపతిచే ప్రారంభోత్సవం

హైదరాబాదు, మే 15

మహిళాలోకానికి, బాలలకు గత 25 యేండ్లుగా చేసిన సేవకు గుర్తింపుగా నిరుకు మే నెలలో ఆంధ్రమహిళా సభకు ముద్రాసులో వైభవోపేతంగా రజతోత్సవాలు జరిగాయని హైదరాబాదు ఆంధ్రమహిళా సభవిడుదల చేసిన ప్రకటనలో తెలుపబడినది. ఆంధ్రమహిళా సభ చరిత్రతో మరో ముఖ్యమైన విశేషమే మహిళా సభ హైదరాబాదుశాఖకు సంబంధించిన సంస్థలు నెలకొల్పుటకు వీలుగానూ తన భవనాలు నిర్మాణంకావడమే. ఈ భవనాలకు యీ నెల 17న భారత ఉపరాష్ట్రపతి డా॥ జాకీర్ హుసేన్ ప్రారంభోత్సవం చేయనున్నట్లు ప్రకటనలో పేర్కొనబడినది. ఈ భవనాల నిర్మాణానికి రూ 6 లక్షలు ఖర్చు అయినట్లు దానిలో తెలుపబడినది

ఆంధ్రమహిళా సభ 5 యేండ్ల క్రితం హైదరాబాదు నగరంలో తన కృషిని ప్రారంభించింది. అనతికాలంలోనే ఆంధ్ర మహిళా సభ క్రమక్రమముగా అభివృద్ధి చెందుతూ హైద్రాబాదులో ఒక ప్రముఖ సాంఘిక సేవా సంస్థగా రూపొందింది. ఈ సంస్థ నిర్వహిస్తున్న ముఖ్యమైన కార్యక్రమాలలో చేతి వృత్తుల శిక్షణ కేంద్రం, చేనేత ఉత్పత్తి యూనిట్టు సంక్షేమ విస్తరణ పాత్రేత్తు మొదలైన వాటి నిర్వహణ చేరియున్నది.

ఇంకా ప్రకటనలో యీ క్రింది అంశాలను గురించి వివరించబడినది. దక్షిణ భారతంలోని వివిధ రాష్ట్రాల నుంచి అభ్యర్థినులను యెంపిక చేసి వారికి మహిళా సభ నిర్వహణలో వున్న ఆయా విభాగాలందు శిక్షణ యివ్వటం జరుగుచున్నది. మహిళలకొరకు వయోజన విద్యాతరగతులకోసం నిర్వహించబడుచున్నది. కేంద్రప్రభుత్వసమాజ అభివృద్ధి కార్యక్రమంక్రింద అక్షిలరినస్సు, మంత్రిసాసులు (మిర్ వైఫ్‌లు) శిక్షణ తరగతులు యేర్పాటుచేయబడినవి.

హైద్రాబాదు ఆంధ్రమహిళా సభ సూతనభవనాలు అసెంబ్లీహాలు, చేతి వృత్తుల శిక్షణకేంద్రం, విద్యార్థినుల హాస్టల్, చేనేతపరిశ్రమ వర్కుషాపు యేర్పాటుచేయుటకు వీలుగా నిర్మించబడినవి. ఈ భవనాల నిర్మాణానికయి రాష్ట్రప్రభుత్వం ఆంధ్రమహిళాసభకు ఉస్మానియా యూనివర్సిటీ రోడ్డు దాపులలోని నాలుగున్నర యకరాల భూమిని విరాళముగా యిచ్చింది. కేంద్రప్రభుత్వం గ్రాంటు రూపములో యిచ్చిన మొత్తాలు ప్రజలనుంచి విరాళాలుగా సేకరించిన మొత్తముతోకలసి రూ 6లక్షల వ్యయంతో యీ భవనాలను నిర్మించటం జరిగింది.

రూ 2 లక్షల అంచనా ఖర్చుతో మరో భవనం నిర్మించబడుచున్నది. ఈ భవన నిర్మాణం పూర్తిఅయినదీదట దీనిలో సభకు 2 దిన నర్సింగ్ హోం యేర్పాటుచేయబడుచుంది. ఈ నర్సింగ్ హోం స్త్రీలకు, పిల్లలకు ప్రత్యేకింపబడుతుంది.

ప్రభుత్వంద్వారా లభించే సహాయ సహకారములతోను ప్రజలందరచేసే సహకారములతోను నగరంలోని ఆంధ్రమహిళాలోకానికి బాలలకు విద్యా విషయంలోను తదితరవిషయాలలోను యింకాధికముగా కృషిచేయ సంకల్పించి ది.

మరో భవనం

రూ 2 లక్షల అంచనా ఖర్చుతో మరో భవనం నిర్మించబడుచున్నది. ఈ భవన నిర్మాణం పూర్తిఅయినదీదట దీనిలో సభకు 2 దిన నర్సింగ్ హోం యేర్పాటుచేయబడుచుంది. ఈ నర్సింగ్ హోం స్త్రీలకు, పిల్లలకు ప్రత్యేకింపబడుతుంది.

ప్రభుత్వంద్వారా లభించే సహాయ సహకారములతోను ప్రజలందరచేసే సహకారములతోను నగరంలోని ఆంధ్రమహిళాలోకానికి బాలలకు విద్యా విషయంలోను తదితరవిషయాలలోను యింకాధికముగా కృషిచేయ సంకల్పించి ది.

మృతశిశువును కుక్క ఎత్తుకుపోయిన సంఘటన

తెనాలి ఆసుపత్రి ఆవరణలో సంభవించిన వైనం

తెనాలి, మే 15

ఆసుపత్రిలో ప్రసవించిన స్త్రీ వద్దఉన్న పసికందును కుక్క ఎత్తుకపోయిన మరో సంఘటన తెనాలి ఆసుపత్రి ఆవరణలో జరిగింది.

చావవారి పాలెమునకు చెందిన 30 సంవత్సరాల ఒక స్త్రీ తెనాలి ఆసుపత్రిలో ప్రసవించింది. నిన్న ఆ స్త్రీ కన్న పసికందును ఒకకుక్క ఎత్తుకపోయింది. ఆపసికందును కుక్క 50 గజాలవరకూ లాగుకొని తీసుకు పోయిన తర్వాత ఆ శిశువును కుక్కనుండి వదిలించి కాపాడారు. ఈలోగా కుక్కఆ శిశువు కాలుబట్టి, చెయ్యిబట్టి భక్షించింది.

ఈ సంఘటనను గురించి నిన్న ఆసుపత్రి అధికారి డా॥ వెంకటేశ్వరరావు విలేఖరులకు వివరిస్తూ ఆస్త్రీ పాలు లేని శిశువునే కన్నదని చెప్పారు.

వెంటనే ఆ ఆసుపత్రి అటెండెంటు మృతశిశువును శవాలగదికి తీసుకుపోగా అగదితాళం వేసి వున్నందున తాళపుచెవి తీసుకరావడానికని అటెండెంట్ తిరిగి వచ్చింది. మృతశిశువును ఆ శవాలగదివద్దనే అటెండెంటు వదలి వచ్చింది. ఈసమయంలో ఒక కుక్క ప్రహరీ గోడదూ

డా॥ కె. ఎల్. రావు విదేశీ పర్యటన

విజయవాడ, మే 15

కేంద్ర జల విద్యుత్ కమిషన్ మాజీ చైర్మన్ డా. కె. ఎల్. రావు ఆరు వారాల పాటు పశ్చిమ జర్మనీ బ్రిటన్ స్విట్జర్లాండ్, ఈ జిల్లులలో పర్యటించు టకు యీ నెల 18న బయలుదేరి వెళ్ళుతున్నారు.

బడుగుదేశాలలో నీటి పారుదలలభి వృద్ధి అనే అంశంపై యీ నెల 24వ వారంలో జెట్టన్‌లో జరిగే గోష్ఠిలో డా. కె. ఎల్. రావు ప్రసంగిస్తారు. పశ్చిమ జర్మనీ ఆహ్వానంపై ఆయన అక్కడికి వెళ్ళుతున్నారు.

డా. రావు యీ నెల 26న లండన్‌కు వెళ్ళి బ్రిటన్ పార్లమెంటరీ శాస్త్రీయ సంఘ కార్యకలాపాలు, అంచనాలసంఘం; నెల్టు కమిటీల కృషిని పరిశీలిస్తారు. వచ్చేనెల 12 వరకు ఆయన బ్రిటన్‌లో గడుపుతారు. పమ్నాడు జనీవాకు చేరి మట్మార్కు డాన్సు: తదితర అభివృద్ధి కార్యక్రమాలను తిలకిస్తారు. ఎగువ సీతలేరు ప్రాజెక్టు కొరకుస్విట్జర్లాండ్‌కు ఆర్డరిచ్చిన యంత్ర పరికరాలు మన దేశానికి, త్వరగా విడుదల చేసే విషయమై సంప్రదింపులు జరుపుతారు. డా. కె. ఎల్. రావు, ఫ్రాంకుఫర్టు మీదుగా జూన్ 20న కెయిరోకు వెళ్ళుతారు. అచ్చట నీటిపారుదల ఆశ్వాన్ డాం నిర్మాణాన్ని పరిశీలిస్తారు. జూన్ 28న యీయన సంచిత్వదేశానికి తిరిగి వస్తారు.

కేంద్ర పాక్ మంత్రుల అపీలు

పాక్ సుప్రీం కోర్టు కొట్టివేత

కరాచీ, మే 15

మంత్రులుగా నియమించబడినప్పటి నుండి జాతీయ శాసనసభ సభ్యత్వాన్ని కోల్పోయినట్లేనని ముగ్గురు కేంద్ర పాకిస్థాన్ మంత్రులను గురించి ఢాకా హైకోర్టు యిచ్చిన తీర్పుమీద ముగ్గురు కేంద్ర పాకిస్థాన్ మంత్రులూ పాకిస్థాన్ సుప్రీంకోర్టుకు దరఖాస్తు పెట్టగోగా ఆ దరఖాస్తు త్రోసివుచ్చబడింది.

అపీలు చేసుకున్న కేంద్ర పాకిస్థాన్ మంత్రులు ఫజల్ ఖాదర్ కోదరి, అబూసలాల్ ఖాన్, పహీదుజ్జమానులు.

ప్రకటన

నేనే వాహదలీ కుమారుడ

చైన మీర్ అబ్బాసలీ, పోస్టు మాస్, మంథని ఇకముందు నుండి కె. రాజేశంగా వ్యవహరింపబడగలను.

నేడే ఆఖరి రోజు

జనతా ప్రొడక్షన్స్:

పరివర్తన

తా: నాగేశ్వరావు, సావిత్రి, ఎస్. టి. రామారావు.

రాజేశ్వర్-సికింద్రాబాద్

ఆటలు: 6-15, 9-30.

నేడే ఆఖరి రోజు

బి. డి. కపూర్స్:

ఏదిల్ కిస్కాదూం

తా॥ శశికపూర్, రాగిణి, ఆగా, అన్వర్.

హాయల్- హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30.

—మ్యూజికల్ ఫిల్మ్సు విడుదల.

గృహవాసి

అత్యద్భుత సాహసోపేతమైన రుమాంటిక్ గాథాచిత్రము

a జెమినీ పిక్చర్

ప్యాలెస్- హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30.

నిర్మాత: ఎస్. ఎస. వాసన్

దర్శకత్వం: కిషోర్ సాహు

సంభాషణలు: పండిట్ ముకరమ్‌శర్మ

పాటలు: షకీల్ సంగీతం: రవి

మరియు బారాంగాబాద్, జాల్నా, లాతూర్, గుల్బర్గా, నిజామాబాద్, వరంగల్, నాందేడ్. (BAHAR)

శోభకృత్ సం॥ వైశాఖ బ॥ సప్తమి ఉ 7-29 ధనిష్ఠ తె 4-3
ఉ వ 8-9 మొ: 9-45 వరకు
(శాలివాహన శకము 26-2-1885,
16-5-1963 గురువారము

"ప్రకృతి గుణంబులఁ గొని బహు వికృతపు రూపముల నట్లు వెల్గి గొలిపె నేనకలంకుండ నరూపుఁడఁ బ్రకృతి దొఱఁగి నిలిచెదను నిరంజన మహిమున్."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

16 మే 1963

గురు వారము

చిన్నతరహా నీటి వనరులు

—(o)—

ఇటీవల ఒక ప్రసిద్ధ ఇంజనీయర్ వెల్లడించిన అంకెలను గమనించినచో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో చిన్నతరహా నీటివనరులకు ఉన్న అత్యధికమైన ప్రాధాన్యత స్పష్టము కాగలదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో మొత్తము 2 కోట్ల 80 లక్షల ఎకరాల భూమి సాగుచేయబడుచున్నది. సాగుచేయబడుచున్న భూమిలో దాదాపు నాలుగవ వంతు భాగానికైనా నీటి పారుదల వసతిలేదని చెప్పినచో మనకు ఆశ్చర్యము కలుగక తప్పదు. పైన ఉదాహరించిన ఇంజనీయర్ అంచనాల ప్రకారము మనరాష్ట్రమునందు సాగుచేయబడుచున్న భూమిలో 68 లక్షల ఎకరాలభూమికి మాత్రము నీటి వసతి లభ్యమగుచున్నది. ఈనీటి వసతికిమూలము పెద్దతరహా వనరులు కావొచ్చును; చిన్నతరహా నీటి వనరులు కావొచ్చును; లేక మూడు - నాలుగు మాసాలకు మాత్రము పరిమితమైన వర్షాలు కావొచ్చును. 68 లక్షలఎకరాలలోను సగానికంటె యెక్కువ భూమికి చిన్నతరహా నీటి వనరుల వలననే నీరు లభ్యమగుచున్నదని మరొక అంచనా. అనగా మన రాష్ట్రములో నీటి పారుదల క్రింద ఉన్న సేద్యపు భూమిలో సగ భాగము చిన్నతరహా నీటివనరుల మీద ఆధారపడి యున్నదన్నమాట. చిన్నతరహా నీటి వనరుల ప్రాధాన్యతను వివరించడానికి యింతకంటెను మంచి నిదర్శనము మరొకటి దొరుకదు

మన ప్రణాళికలు, పెద్ద పెద్ద బహుళార్థ సాధక ప్రాజెక్టులు ప్రారంభమయిన తరువాత చిన్నతరహా, పెద్ద తరహా నీటి వనరుల విభజనలో కొన్ని మార్పులు జరిగినవి. ఇదివరకు అంటే ప్రాజెక్టులు లేని కాలమున పెద్ద పెద్ద చెరువులు గూడ పెద్ద తరహా నీటి వనరులుగా లెక్కించబడినవి. కాని నిజానికి యీ చెరువుల కింద చాలచోట్ల నూరు లేక రెండు నూర్ల యెకరాలకంటె యెక్కువ భూమిని సాగుచేయుటకు అవకాశము ఉండదు. కొన్నికొన్ని చెరువులు ఒకసారిని డినచో రెండు పంటలకు అవసరమైననీరులభ్యం కాగలదు; మరికొన్ని సంవత్సరములో రెండుసార్లునిండినా ఒక పంటకు తగిన నీరు లభించదు. మొత్తానికి చెరువులు, కుంటలు, బావులు యీరోజు చిన్నతరహా నీటి వనరులుగా పరిగణింపబడుచున్నవి. తెలంగాణములో యీ నాడు వ్యవసాయము దాదాపుగా నూటికి నూరుపాళ్లు చిన్నతరహా నీటి వనరుల మీద ఆధారపడి యున్నది. ఈ చిన్నతరహా నీటి వనరులైనా యీనాటివికావు; చాల చెరువులు కాకతీయుల కాలమునాడు నిర్మించబడినట్టివి. తెలంగాణ ప్రాంతానికి సంబంధించినంత వరకు యిటీకల కొత్తగా చెరువులు, కుంటలు నిర్మించబడలేదనే చెప్పవలెను.

కనీసము యిదివరకున్న చెరువులు, కుంటలనయినా బాగు చేయించినచో రైతుకు కొంత మేలు చేకూరగలదు; నీటివసతి లభించి అధిక ధాన్యోత్పత్తి వీడు భూముల సేద్యము జరుగగలదు. ప్రభుత్వము చిన్నతరహా నీటివనరుల మరమ్మతు కార్యక్రమాలను, పునర్నిర్మాణము పనులను చేపట్టినట్టు చాలసంవత్సరాల నుండి వింటున్నాము. అయితే యీ పథకాలు యెంత వరకు సక్రమముగా అమలు జరిగినవి? ఒకవేళ యీపథకాలు అమలు జరిగినచో వీనివలన రైతుకుచేకూరిన లాభమేమిటి? చిన్నతరహా నీటి వనరుల వలన శాశ్వత ప్రయోజనాలు ఒనగూరే అవకాశములున్నవా యను రెండు మూడు అంశాలను జాగ్రత్తగా పరిశీలించ వలసి యున్నది. రాష్ట్ర ప్రభుత్వము యీ విషయములో శ్రద్ధకనబరచగలదని విశ్వసించుచున్నాము.

దామరంచలో 300 గుడిసెలు నష్టం

12వ తేదీన తుఫానుగాలి కారణంగా

దామరంచ, మే 15

దామరంచ ప్రాంతాల్లో 12వ తేదీ సాయంత్రం గొప్ప తుఫాను గాలి వర్షము చెలరేగి దాదాపు 300 పూరి గుడిసెలు కూలిపోయాయి. చాలమంది నిర్వాసులైనారు. తుఫాను గాలివలన కొన్నిచెట్లు విరిగి పడినవి కూడా. తుఫాన్ గాలివలన స్థానిక "రైసుమిల్లుకు చెందిన" టిన్ రేకులు దాదాపు రేంజుఫర్లాంగ్ లదూరంవరకు ఎగిరి పోయినాయి.

దాదాపు 23 దినముల క్రితము, అనగా ఏప్రిల్ 20నవడగండ్లు పడి దామరంచ గ్రామప్రజలకు రు.24000 నష్టమయినవి.

వరంగల్లులో ఇద్దరు స్వర్ణకారుల మృతి

వరంగల్లు, మే 15

నాల్గు దినాల క్రితం వరంగల్ నగరంలో ఒక స్వర్ణకారుడు ఆకలి బాధతో చనిపోయినట్లు స్థానికవిశ్వకర్మసంఘం ద్వారా తెలుస్తున్నది.

బంగారం కంట్రోలు నిబంధనలవల్ల పనిదొరకక ఆ స్వర్ణకారుడు ఆకలి బాధకు తట్టుకోలేకపోయాడట.

ఇంతకు మునుపు వరంగల్‌లో మరొక స్వర్ణకారుడే పరిస్థితుల్లో చనిపోయినట్లుగూడా తెలుపబడుతున్నది.

చాలమంది స్వర్ణకారులు నిరుపాధికులైనందున స్థానిక ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజికి దరఖాస్తులు పెట్టుకున్నా లాభం లేకపోయిందట. స్థానిక ఆజంజాహి మిల్లు ద్వారా కూడా వారికి జీవనోపాధి లభించలేదట.

ఇరాక్ కమ్యూనిస్టు పార్టీపై నిషేధం

బగ్దాద్, మే 15

ఇరాక్ కమ్యూనిస్టుపార్టీని రద్దుపరచి దేశమంతటా దాని శాఖలను మూసివేయించి పార్టీ ఆస్తుల్ని స్వాధీనం చేసుకోడానికి ప్రభుత్వానికి అధికారమిస్తూ సివిల్ కోర్టు ఉత్తర్వులు జారీచేసింది.

కాశిం ప్రభుత్వాన్ని కూలద్రోసిన ఫిబ్రవరి 8 నాటి విప్లవానికి ఇరాక్ కమ్యూనిస్టుపార్టీ వ్యతిరేకంగా ఉండి పరాయి ఏజంటుగా వ్యవహరిస్తున్నందున యీ ఉత్తర్వులు జారీ అయినట్లు పేర్కొనబడింది. ఇరాక్ కమ్యూనిస్టు పార్టీ తన అనుయాయులకు విప్లవాన్ని నిరోధించి కాశిను బలపరచాల్సిందిగా ఆదేశాలిచ్చిందట.

ఏటా 5 లక్షలటన్నుల చక్కెర ఎగుమతి

1963 నుండి సాధ్యపడగలదని

భారత సుగర్ మిల్స్ సంస్థ అధ్యక్షుని ఆశాభావం

న్యూఢిల్లీ, మే 15

భారతదేశం నుండి 1962 లో 14.82 కోట్ల విదేశీద్రవ్యం ఆర్జించగలిగిన 3.73 లక్షల టన్నుల పంచదారను విదేశాలకు ఎగుమతి చేసినట్లు ఇండియన్ సుగర్ మిల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం. ఎస్. పిట్టీ నేడు తెలియజేశారు.

1963 లో యీ ఎగుమతులు 5 లక్షల టన్నులవరకూ ఉండవచ్చునని ఈ చక్కెరఎగుమతులవల్ల 30కోట్ల వరకూ విదేశీ ద్రవ్యం ఆర్జించవచ్చునని శ్రీ పిట్టీ అంచనా వేశారు.

దేశానికి విదేశీ ద్రవ్యాన్ని ఆర్జించి పెట్టగల పరిశ్రమల్లో మూడవ స్థానం ఇప్పుడు చక్కెర పరిశ్రమకు లభించింది. మొదటి రెండు స్థానాలూ జనుము, తేయాకు పరిశ్రమలవి.

ఇండియన్ సుగర్ మిల్స్ అసోసియేషన్ వార్షిక సర్వసభ్య సమావేశంలో అధ్యక్షోపన్యాసమిస్తూ శ్రీ ఎం. ఎస్. పిట్టీ ఈ విషయాలు తెలియజేశారు.

1962 లో జపాన్ మార్కెట్లకు భారత చక్కెర ఎగుమతులు సాగడం ఒక ప్రధానాభివృద్ధిగా ఆయనపేర్కొన్నాడు కూడా. ప్రపంచంలో చక్కెర దిగుమతి చేసుకొనే ప్రధాన దేశం జపాన్. 1.4మిలియన్ టన్నులవరకూ జపాన్ విదేశాల నుండి ఏటా చక్కెరను దిగుమతి చేసుకుంటుంది. అయినా 1962 వరకూ జపాన్‌కు ఇండియా నుండి చక్కెర సప్లయిఅయ్యేదికాదు. జపాన్ కేవలం ముడి చక్కెరనే దిగుమతి చేసుకుంటున్నందున ఈ అవకాశం ఇండియాకు లభించలేదు. ఇండియాలోకూడా ముడిచక్కెర ఉత్పత్తి సాగిస్తున్నందున ఈ సంవత్సరం జపానుకు ఇండియానుండి 90 వేల టన్నుల ముడి చక్కెర ఎగుమతి చేయబడినట్లు తన ప్రసంగంలో శ్రీ ఎం. ఎస్. పిట్టీ వెల్లడించారు.

ఏటా 5 లక్షల టన్నుల చక్కెరయినా ఎగుమతి అయ్యేట్లుగా తక్షణమే చక్కెర ఉత్పత్తి అధికం చేయబడాలని శ్రీ పిట్టీ కోరారు. ఇదేమీ కష్టంకాదని కూడా ఆయన అన్నారు.

ప్రపంచమంతటా చక్కెర ఉత్పత్తి ఇప్పుడు 55 మిలియన్ టన్నులుంది, అన్ని దేశాల దిగుమతి అవసరాలు మాత్రం 15.75 మిలియన్ టన్నులున్నాయి. చక్కెర వాడకం కూడా ఏటా 2.5 మిలియన్ మెట్రిక్ టన్నుల చొప్పున పెరుగుతున్నట్లు కూడా తెలుపబడుతున్నది. అందువల్ల భారత దేశం నుండి చక్కెర ఎగుమతి చేయడానికి పెద్దగా ఇబ్బంది పడాల్సిన అవసరమేమీలేదు. పైగా ఆఫ్రోఆసియా దేశాలకు ఏటా 6 మిలియన్ టన్నుల చక్కెర అవసరంఉన్నందున ఇండియా నుండి ఆ చక్కెర ఎగుమతి చేయడం సులభమని శ్రీఎం.ఎస్.పిట్టీ అన్నారు. ఇండియా కామన్వెల్తు చక్కెర ఒప్పందములో చేరడానికి కూడా నిరంతరం కృషిచేయాలని శ్రీ పిట్టీ కోరారు.

చక్కెరపై ప్రభుత్వం ఒక రకమైన కంట్రోలును విధించడంపట్ల శ్రీ పిట్టీ ఆందోళన వ్యక్తపరిచారు. తూర్పు యు-పి, బిహార్, పంజాబ్, మీరట్ డివిజన్‌లకు నిర్ణయించిన చక్కెర ధరలు చాలా తక్కువగా ఉన్నాయని కూడా శ్రీ ఎం.ఎస్. పిట్టీ అన్నారు.

నగలమోజు చీరలపైకి మళ్ళింపు

బొంబాయి, మే 15

14వన్నె బంగారం తప్ప మరో పన్నెబంగారం వాడరాదన్న నిషేధం వల్ల దేశములో యీ పెండ్లిండ్ల సీజన్‌లో వస్త్ర వ్యాపారం దాదాపు రెట్టింపునకు పెరిగినట్లు తెలుస్తున్నది.

14వన్నెబంగారంఆభరణాలుకానుకలుగా ఇవ్వడం మానివేసి బాలామంది విలువయిన చీరలనేకొని కానుకలుగా యిస్తున్నారట.

బొంబాయిలోని ఒక వస్త్ర వ్యాపారస్తుడు తమ దుకాణంలో రు. 100 నుండి రు- 250వరకు ఖరీదుగల చీరల అమ్మకం 40 శాతం పెరిగిందని తెలిపాడు. మరో దుకాణదారుడు- 300 నుండి రు- 1000 వరకు ఖరీదున్న చీరల అమ్మకం 25 శాతం పెరిగినట్లు వెల్లడించాడు.

అయితే ఈ అధిక వ్యాపారం మళ్ళీ దినసరి వాడకానికి పనికివచ్చే నూలు వస్త్రాలకు లేదనికూడానూలువస్త్రాల చిల్లర వ్యాపారస్తులు చెబుతున్నారు.

శ్రీ నెహ్రూ డెహ్రాడూన్ విశ్రాంతి

డెహ్రాడూన్, మే 15

భారతప్రధాని శ్రీ నెహ్రూ మే 17న మూడు దినాల విశ్రాంతికై యిక్కడికి రానున్నారు. ఆయన సర్క్యూట్ హౌస్‌లో బస చేస్తారు.

ఆఫ్రో ఆసియా మంత్రి వర్గ ప్రతిష్టంభన

రాజీనామాలు, నూతన నియామకాలు

కొలంబో, మే 15

ఆఫ్రో ఆసియా విదేశాంగ మంత్రి డా॥ కాస్ట్రోస్ మాన్యూరు మునాల్ రాజీనామాను అధ్యక్షుడు జోస్ మేరియా గిడో ఆమోదించినట్లు గత రాత్రి ప్రకటించబడింది.

రాజీనామా చేసిన విదేశాంగమంత్రి స్థానే ఆరోగ్యమంత్రి టిరోర్షి మోపాదిల్లాను తాత్కాలికంగా నియమించబడ్డారు.

కార్మికమంత్రి పదవిను డి డోఫాల్కోగిడో మార్టిల్లిని తొలగించి డా॥ బెనార్డోబస్‌ను నియమించినట్లుకూడా తెలుపబడింది.

గత ఆదివారంనాడు 7గురు ఆఫ్రో ఆసియా మంత్రులు, 11గురు కార్యదర్శులు తమ పోర్టు ఫోలియోల్ని ఏ విధంగా మార్చినా సరేనని అధ్యక్షునికి తెలుపుతూ దేశీయాంగశాఖమంత్రి జనరల్ ఎనిక్స్ రాజ్ రాజీనామాపై ఒత్తిడి జరగాలని కూడా కోరారట. లాభాలార్జించే వారిని వారంటులేకుండానే నిర్బంధించాలన్న జనరల్ రాజ్ పథకానికి మంత్రివర్గంలోని యితరుల ప్రీతి కూల్యతతో మంత్రి వర్గ క్లిష్టత సంభవించింది.

జనరల్ రాజ్ రాజీనామా ఇవ్వగా ఆతనిస్థానే జనరల్ ఓసిరిస్ విజెగూన్‌ను నియమించారు, జులై 7న జరిగే అర్జెంటీనా ఎన్నికల ఏర్పాట్లన్నింటికీ సైనిక శాఖ అధ్వర్యం వహిస్తుందని యీ నియామకం వల్ల తెలుపబడుతున్నట్లు అభిజ్ఞులు అన్నారు.

చౌఎన్‌లై నుండి సింహళ ప్రధానికి సరికొత్త సందేశం

కొలంబో, మే 15

చైనా ప్రధాని చౌ ఎన్‌లై నుండి ఒక కొత్త సందేశం నెంటబెట్టుకొని పెకింగ్‌లోని సింహళ రాయబారి ఎ. బి. పెరీరా గతరాత్రి కొలంబో చేరినట్లు భావించబడుతున్నది.

గతరాత్రి అక్కడికి వచ్చిన పెరీరా నేడే సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావోను కలిసి మాట్లాడనున్నాడు. ఇటీవలగా ఐక్యఅరబ్ రిపబ్లిక్ ప్రధాని అలీసబ్రీ పెకింగ్, ఢిల్లీలకువెళ్ళివచ్చిన తర్వాత వ్రాసిన లేఖాంశాల ప్రీతి పదికై పెరీరా, సిరిమావోలు చర్చలు సాగిస్తారని కూడా భావింపబడుతున్నది.

ప్రధాని శ్రీ నెహ్రూ మే 1న వ్రాసిన లేఖ చేరిన తర్వాత అందలి అంశాలు చూసుకొని చౌఎన్‌లై ఈ కొత్త లేఖను వ్రాసినట్లు తెలుస్తున్నది. అయితే చౌ ఎన్ లై సందేశమేమిటో తెలియరాలేదు.

పెరీరా సింహళంలో ఒకవారము దినాలు ఉంటాడు.

చైనా-ఇండియాలు సంప్రదించుకొనేందుకు పూనుకొనేట్లు చేసేనిమిత్తం పరోసారి కొలంబో రాజ్యాలు ప్రయత్నించే అవకాశం లేకపోలేదని పరిశీలకులు భావిస్తున్నారు. మరో చర్య ఏదైనా ఆలోచించేముందు అలీసబ్రీ నుండి ఇంకొకలేఖకోసం సింహళ ప్రధాని ఎదురుచూస్తున్నట్లు సిలోన్ అబ్జర్వర్ పత్రిక వ్రాసింది.

మెదక్ జిల్లాలో కలరా

హైదరాబాద్, మే 15

మెదక్ జిల్లాలో కలరా వ్యాపించే ప్రమాదం యేర్పడినందున ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మెదక్ జిల్లా ఆరోగ్యశాఖాధికారికి, 1950 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా ప్రాంతం అంటువ్యాధులచట్టం 16వ సెక్షన్‌లోని (2)వ సబ్ సెక్షన్‌లో నిర్దేశించిన అధికారాలన్నింటినీ సంక్రమింప జేసింది.

చైనీయుల శిబిరంలో ముష్టి యుద్ధాలు

చైనాకు వెళ్లుతున్న వారిని కాదని ఇండియాలోనే ఉండడానికి 900 మంది నిర్ణయం

న్యూఢిల్లీ, మే 15

ఢిల్లీ శిబిరంలో నిర్బంధమందున్న 900 మంది చైనీయులు తమ దేశానికి పోవడానికి నిరాకరించి యిక్కడనే ఉండిపోతామని తెలియ బరిచారు.

భారత దేశంలోనే ఉండిపోదలచిన యీ చైనీయుల మనసుల్ని మార్చడానికి శిబిరంలోఉన్న చైనా అనుకూల శక్తులు కొంత హింసా ప్రవృత్తిని కూడా ప్రదర్శించాయి. అయినా వారు వినలేదని తెలుస్తున్నది.

ఈ ఢిల్లీ శిబిరంలో చైనా అనుకూలవర్గంవారు. భారతదేశంలోనే ఉండిపోదలిచిన వర్గం వారూ చివరకు ముష్టియుద్ధానికి దిగారు. శిబిరాధికారులు జోక్యం కలిపించుకొని పరిస్థితి విషమించకుండా పడ్డారు.

భారతదేశంలోనే ఉండిపోదలిచిన చైనా నిర్బంధితులకు అన్నివిధాల సౌకర్యాలూకల్పించి వారి పాతవస్తువులను తిరిగి సాగించనీయడానికి కూడా భారత ప్రభుత్వం నిర్ణయించింది.

దిబ్రూరీ శిబిరంలో ఇంకొక 400 మంది చైనీయులున్నారు. వారంతా మరో జట్టుగా వెళ్ళిపోయిన తర్వాత ఆ శిబిరం మూసివేస్తారు. వీరిని తీసుకుపోవడానికి రెండు చైనా నౌకలు రానున్నాయి. మొదటి జట్టుగా 800 మంది క్రిందటి నెలలో వెళ్లారు.

నదీజలాల సమస్యపై మహారాష్ట్ర వైఖరికి మరోసారి సమర్థన

బొంబాయి, మే 15

కృష్ణా గోదావరీ నదీజలాల వివాదానికి సంబంధించి తమ రాష్ట్రం అవలంభిస్తున్న వైఖరి హేతుబద్ధమైనదనీ సమంజసమైనదని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ యస్. ఎస్. కన్నంవార్ నేడిక్కడ జరిగిన రాష్ట్ర అఖిల పార్టీల సమావేశంలో నుడివారు.

ఈ సమావేశానికి రాష్ట్ర మంత్రులు, శాసన సభ్యులు, రాజకీయ నాయకులు, ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్తలు, వ్యవసాయదారులు, పారిశ్రామిక వేత్తలు, ఇంజనీయర్లు హాజరైనారు.

జాగు జరుగకుండా న్యాయాన్ని పొందడానికిగాను గౌరవనపలసిన సూత్రాలకు పరిశీలించాలన్నదే ఈ సమావేశం లక్ష్యమని శ్రీ కన్నంవార్ అన్నారు.

మహారాష్ట్ర నీటి పారుదల విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ శంకరరావు చవాన్ చర్చను ప్రారంభిస్తూ కృష్ణా గోదావరి నదీజలాలకు సంబంధించిన రాష్ట్రాలకు జలాల పంపిణీని కొన్ని సూత్రాల ప్రాతిపదికపై జరపాలని తమ ప్రభుత్వం ఎప్పుడూ పేర్కొంటూనే ఉన్నదని అన్నారు.

జనాభా, సేద్యానికి యోగ్యమైన ప్రాంతం, వంటిసూత్రాల ప్రాతిపదికపైన నదీజలాల విభాగం జరగాలన్నది వాటికి సంబంధించినంతవరకు కేంద్ర విద్యుచ్ఛక్తి నీటి పారుదల మంత్రి అంగీకరించారని శ్రీ చవన్ అన్నారు. అయితే వాటిని ఆచరణలో పెట్టినప్పుడు అనేక కష్టాలు ఎదురౌతాయని ఆయన అన్నారు.

కేంద్ర మంత్రి ఆమోదించిన సూత్రాలను అమలులో పెట్టడానికి ఎదురయ్యే ఇబ్బందులు ఏమిటో తాను అవగాహన చేసుకోలేక పోతున్నానని శ్రీ చవన్ అన్నారు,

జనాభా ప్రాతిపదికపై కృష్ణా నదీజలాలను పంపిణీచేస్తే ఎగువ రాష్ట్రాలలో చాలవంత భూమి లభ్యం కాగలదని చవన్ అన్నారు. జనాభా ప్రాతిపదికపై విభజనచేస్తే మహారాష్ట్ర జిల్లాలకు 23.2 శాతం; మహారాష్ట్ర జిల్లాలకు 25.3 శాతం; ఆంధ్ర జిల్లాలకు 40 శాతం పైగా నీరు లభించగదని చవాన్ అన్నారు.

కృష్ణా గోదావరీ జలాలవివాదానికి సంబంధించి మహారాష్ట్ర వైఖరిని రాజకీయంగా బహుళ ప్రచారం పొందేలా చేయాలని పంజాబ్ మాజీ గవర్నర్ శ్రీ గాడ్గిల్ అన్నారు:

రాష్ట్రప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని ప్రజలంతా సమైక్యముగా బలపరుస్తారన్నభావం కేంద్రానికి కలిగేలా చేయాలని గాడ్గిల్ అన్నారు,

మహారాష్ట్ర వైఖరిని బలపరుచుకునేందుకుగాను ఢిల్లీలో, రాష్ట్ర రాజధానులలో వాదాలు సృష్టించవలసిన అవసరం ఏర్పడిందనీ, శీఘ్రమైన ప్రచారోద్యమంద్వారా ప్రజలకు ఈ సమస్యను తెలియచేయాలని పలువురు వక్తలు గట్టిగా చెప్పారు.

శ్రీ భోన్‌స్లే మృతికి సంతాపం

కేంద్ర విద్యాశాఖ కార్యాలయాల మూసివేత

న్యూఢిల్లీ, మే 15

జాతీయ క్రమశిక్షణ పథకం డైరెక్టర్ జనరల్ శ్రీ కె. కె. భోన్‌స్లే మరణంపట్ల సంతాపసూచకంగా కేంద్రప్రభుత్వ విద్యాశాఖ కార్యాలయాలూ జాతీయ క్రమశిక్షణ పథకం డైరెక్టరు జనరల్ కార్యాలయాలూ మూసివేయబడ్డాయి.

సరిస్కాలో నిన్న శ్రీ భోన్‌స్లే ప్రధాని శ్రీ నెహ్రూతోపాటు శిక్షితుల విన్యాస సమావేశానికి హాజరై వేదికమీదనే అకస్మాత్తుగా పడిపోయి దనిపోయారు. శ్రీ భోన్‌స్లే జాతీయ క్రమశిక్షణ పథకాన్ని రూపొందించిన వ్యక్తి.

విద్యాశాఖ సిబ్బంది యీ ఉదయం డివ్యూటీ విద్యామంత్రి శ్రీమతి సుందరా రామచంద్రన్ అధ్యక్షతన సమావేశమై సంతాప తీర్మానం కావించారు.

ఇండియా-బ్రిటన్ల మధ్య దీర్ఘకాల ఒప్పందాలు

బ్రిటిష్ లేబర్ పార్టీప్రతినిధివర్గ ప్రముఖుడు స్ట్రాచీప్రసంగం

న్యూఢిల్లీ, మే 15

బ్రిటన్‌లో లేబర్ పార్టీ ప్రభుత్వానికి వస్తే ఇండియా పై దాడి జరిగి నప్పుడు ఇండియాకు అవసరమయిన సహాయాన్ని తప్పక అందిస్తుందని బ్రిటిష్ లేబర్ పార్టీ నాయకుడు జాన్ స్ట్రాచీ అన్నాడు.

మలేసియా సమస్యను ప్రస్తావించి స్ట్రాచీ మలేసియా ఫెడరేషన్ నిర్మాణాన్ని నిరోధించడానికి చైనా అధ్వర్యాన సాగుతున్న పన్నాగాల్ని గురించి ఇండియా నిర్లక్ష్యంగా ఉండరాదని కూడా అన్నాడు.

బ్రిటిష్ లేబర్ పార్టీ ప్రతినిధివర్గం ఒకటి భారత-పాకిస్తాన్ దేశాల పర్యటనకుగాను ఇక్కడికి వచ్చింది. అందులో సభ్యుడుగావచ్చిన స్ట్రాచీ ప్రపంచ వ్యవహారాల భారత కౌన్సిల్ లో ప్రసంగిస్తూ దీర్ఘకాల ఒప్పందాలు, ధరలస్థిరీకరణ, భారీ కొనుగోలు పథకాలను గురించి ఇండియా- బ్రిటన్‌ల ప్రభుత్వాల మధ్య గట్టి పరిశీలన జరగాలని అన్నాడు. ఈ పరిశీలన అనుకరం ఒప్పందాలు బ్రిటన్- ఇండియాల మధ్యనే నాకుదుర్చుకోబడవచ్చు లేదా కామన్వెల్తు దేశాలన్నింటికి సంబంధించినట్లుగానూ కుదుర్చుకోబడవచ్చునని స్ట్రాచీ సూచించాడు.

ఆంగ్లో- ఇండియన్ వాణిజ్య వ్యవహారాలను పరిశీలించడానికి వాటి అభివృద్ధిని గురించి ఆలోచించడానికి తమ ప్రతినిధివర్గం ఈ పర్యటనకు వచ్చిందని పేర్కొంటూ స్ట్రాచీ తన ప్రసంగంలో ముఖ్యంగా ఆర్థికాంశాలను గురించి వివరించాడు.

సమావేశానికి ప్లానింగ్ కమిషన్ సభ్యుడు డా॥ వి. కె. ఆర్. వి. రావు అధ్యక్షత వహించారు. స్ట్రాచీ భారత భారతదేశానికి గొప్ప మిత్రుడనీ ఆయన అభివర్ణించారు. ఇదివరకు స్ట్రాచీ బ్రిటిష్ ప్రభుత్వంలో యుద్ధశాఖను, ఆహారశాఖను నిర్వహించారనీ మళ్ళీ లేబర్ పార్టీ అధికారంలోకి వచ్చేట్లయితే తప్పక ఉన్నతహోదాను అలంకరించగలరనీ శ్రీ వి. కె. ఆర్. వి. రావు అన్నారు. స్ట్రాచీ మంచి ఆర్థికవేత్తనీ మంచి ప్రజాస్వామిక స్వామ్యవాదినీ కూడా ఆయన ప్రశంసించారు.

దక్షిణాఫ్రికా శరణార్థిని

టాంగీకా ప్రభుత్వంబహిష్కరణ

డార్లోనీ, మే 15

దక్షిణాఫ్రికాకు చెందిన ఆఫ్రికా రాజకీయ శరణార్థిని, జర్నలిస్టు అగుమిస్ ఫ్రిగేనీవ్వాలాను తమదేశం నుండి వెళ్ళిపోవాల్సిందిగా ఆదేశిస్తూ నిన్న టాంగనీకా ప్రభుత్వం ఉత్తర్వుచేసింది.

"స్పియర్ హెడ్" అనుపేరిట సౌత్ ఆఫ్రికన్ వ్యవహారాలను గురించి ఒక వెలసరి పత్రికకు మిస్ ఫ్రిగేగన్ వాలా సంపాదకురాలుగా ఉంటున్నది. దక్షిణాఫ్రికాలో రాజకీయ దమననీతి ప్రబలంగా ఆమెదక్షిణాఫ్రికాను డిపైలు దేశ రెండేళ్లక్రితం దాసుస్సలాం చేరుకుంది.

కెనడా నుండి 16 కారిబో విమానాలు

కొనుబడి నిమిత్తం 12న్నర మిలియన్ డాలర్ల ఋణానికై ఇండియా-కెనడా ఒప్పందం

ఒటావా, మే 15

పదహారు కారిబో విమానాలను, వాటి విడిభాగాలను కొనడానికి సంబంధించిన ఇండియా-కెనడా ఆర్థిక ఒప్పందంమీద నిన్న సంతకాలు జరిగాయి. ఈ ఒప్పందం ప్రకారం ఇండియాకు కెనడా నుండి 12.5 మిలియన్ల డాలర్ల ఋణం లభిస్తుంది.

ఈఋణమొత్తంతో కారిబో విమానాల పరికరాలను డి హావిలాండ్ విమాన కంపెనీ నుండి కొనాలి. ఈ ఋణం ఐదేళ్ళ తర్వాత తీర్చాలి, మామూలు వ్యాపారరీత్యా ఉండేవడ్డీ ఉంటుంది.

భారతదేశ ప్రస్తుత అవసరాలను గమనించి కెనడా ప్రభుత్వం 2 మిలియన్ డాలర్లను గ్రాంటుగామంజూరు చేసింది. ఈగ్రాంటు మొత్తంతోవడ్డీలో సగం చెల్లుబడి కాగలదు.

కెనడానుండి సప్లయికాగల కారిబో విమానాలు ముఖ్యంగా తూర్పు సరిహద్దు ప్రాంతాల్లో రవాణాకు పనికి వస్తాయి. ఈ సంవత్సరం నుండి 1964 మధ్య ప్రాంతాలలోగా ఈ విమానాలు భారతదేశం చేరుకుంటాయి.

ఈ ఒప్పందం మీద భారత మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి, కెనడా విదేశాంగ

మీ ఇంటికి, ఆఫీసుకు దివ్యమైనవి...

వీరా స్టీల్ క్యాబినెట్లు

అధునికమైన మెషీన్లతో యాంత్రికంగనే పెద్దది చేయబడిన బొంబాయిలోని మా కార్ఖానాలో ఆధునికమైన ఉత్పత్తి పద్ధతులలోనే వీరా స్టీల్ క్యాబినెట్లు తయారుచేయబడుతున్నాయి. త్రుప్పు పట్టుకుండా మరియు తినివేయబడకుండా ఉండే స్టీలునుండి తయారుచేయబడిన వీరా క్యాబినెట్లకు 3 విధములుగా తాళములేసే ఏర్పాటు కలదు. వీని షెల్వులను మీ యిష్టమువచ్చినట్లు అమర్చుకోవచ్చును మరియు వాటి మెరుగు చాల కాలము ఉంటుంది.

వీరా వారి అధికారముపొందిన డీలర్ల వద్ద అన్ని ముఖ్య కేంద్రములలోను అమ్మబడుతున్నాయి

వీరా స్టీల్ వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి-54

KSW-4363

బందరు రేవు అభివృద్ధికి 25 లక్షలు కేటాయింపు

ఈ నెలనుండే పని ప్రారంభించే సూచన

(గోలకొండ పత్రిక విలేఖరి)

బందరు, మే 15

బందరు సమీపానగలఉప్పుటేరును, బందరురేవును బాగుచేస్తారనీ, ఇందుకు 25 లక్షల రూపాయలతో ఒక పథకాన్ని ఈ నెలనుంచి ప్రారంభించనున్నారనివిశ్వసనీయంగా తెలుస్తున్నది

బందరురేవు అభివృద్ధికి, కేవలవేట అభివృద్ధికి ప్రభుత్వంతల పెట్టిన పథకాలను అమలుపరిచేవిషయంలో బందరురేవును పరిశీలించడానికి ఆంధ్రరాష్ట్రపోర్టు ఆఫీసరు శ్రీ ఎల్.టి. ఎట్టి, శ్రీ ఎ.డి. మణి (డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్) హైదరాబాద్‌నుంచి ఈమధ్య యిక్కడకు వచ్చారు. సముద్రానికి వెళ్ళే ఉప్పుటేరును, సముద్రంనేరును బాగు పరిచేనిమిత్తం పథకాలు ఆలోచనలో వున్నాయట. ఉప్పుటేరు ఎంతో పొడవుగా, అనేక వంకర్లతో వున్నదున, దానిని పొడవు తగ్గించి, నూటిగా సముద్రానికి తీసుకువెళ్ళేందుకు అనువుగా చేస్తారు. దానిలోని బురద పూడికతీస్తారట. లోతుకూడా ఎక్కువ చేస్తారట, సముద్ర ముఖద్వారము కూడా స్థిరపరచి మరుగు బురద పూడికతీసి లోతుచేస్తారు. ఇందువల్ల నౌకాయానం సుఖంతం కావడమే కాక, ప్రతిరోజు కొన్నివందల టన్నుల చేపలుగూడా లభ్యంగాగలవని అధికారులు అందరూ వేశారు, వీటి అభివృద్ధికి 25 లక్షలతో ఒక పథకాన్ని తయారుచేసి పనిని ఈనెలనుంచి ప్రారంభించనున్నట్లు విశ్వసనీయముగా తెలుస్తున్నది.

స్టేట్ పోర్టు ఆఫీసరు శ్రీ ఎల్. టి ఎట్టి, ఫిషరీస్ డైరెక్టరు ఎ. డి. మణి, నేవల్ హార్బర్ బోర్డు సభ్యుడు శ్రీ ఎన్. భక్తవత్సలం, బందరు పోర్టు ఆఫీసరు శ్రీ ఎ. ఎస్. డైగ్ రేపు సందర్శించారు.

గతమాసంలో రాష్ట్ర మంత్రి శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్ అధ్యక్షతను

రాష్ట్ర ఆర్థిక ప్రగతికి లఘుపరిశ్రమల యేర్పాటు

రాష్ట్రమంత్రి డా॥ ఎం. ఎన్; లక్ష్మీనర్సయ్య వెల్లడి

హైదరాబాదు, మే 15

ఆంధ్రప్రదేశ్‌ను ఆర్థికముగా సుస్థిరపన్నం చేయడానికిగాను లఘుపరిశ్రమలు నెలకొనునట్లు చేయటమే రాష్ట్రప్రభుత్వధ్యేయమని లఘుపరిశ్రమల మంత్రి డా॥ ఎం. ఎన్. లక్ష్మీనర్సయ్య సెలవిచ్చారు. చిరాగ్‌అలీ గల్లీలో నెలకొల్పిన కళ్ళ అద్దాల ఫ్యాక్టరీని తిలకించినపిమట రాష్ట్ర లఘుపరిశ్రమల మంత్రి యీ అభిప్రాయాన్ని వెల్లడించారు.

ఈ కళ్ళద్దాల ఫ్యాక్టరీ 1959 లో నెలకొల్పబడినది. దీనిలో యిప్పుడు 60మంది పనిచేస్తున్నారు, ఫ్యాక్టరీలో కళ్ళజోళ్ళ ఫ్రేములుకూడా తయారు చేయాలని రాష్ట్రమంత్రి డా॥ ఎం.ఎన్ లక్ష్మీనర్సయ్య సూచించారు. ఈనష్టకు ప్రభుత్వం సహాయం చేయగలదని హామీ యిచ్చారాయన.

మూడుచక్రాల ట్రాక్టరు

న్యూఢిల్లీ, మే 15

మూడుచక్రాల ట్రాక్టరును బ్రిటన్ జాతీయ వ్యవసాయ ఇంజనీరింగు సంస్థలు తయారు చేస్తున్నారు. 7 హెచ్.పి. పెట్రోల్ ఇంజన్ ఉంటుంది. నాలుగు రకాల వ్యవసాయ పరికరాలను అమర్చవచ్చు. పొడవు 5న్నర అడుగులు. మూడుచక్రాలమధ్యబొడ్డు నవంటి "కూర్చునేచోటు." లివర్ కంట్రోల్స్ రెండు బ్రేకులు పేయడానికి ఒకటి, ముందుభాగంలోఉండే పరికరాలచేత పనిచేయించడానికి మరొకటి.

హైదరాబాదులో జరిగినసమావేశంలో చర్చించబడిన అంశాన్ని అమలుపరిచేందుకు ఈ అధికారులు బందరువచ్చినట్లు తెలుస్తున్నది.



హైద్రాబాద్-ఎ

శుక్రవారం మే 17

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 ప్రస్తుతాంశం, 7-20 గాంధీమార్గము 7-30 మంగళ్ళ శేషరావు: వయొలిన్. 7-45 జి. వి. శ్రీరాములు: సితార్ 8-00 అం-వా, 8-15 దేశభక్తి పాటలు:ఎస్. గోవిందాచారి 8-30 కె, శాత 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 రేడియో కళాశాల 1-30 జి, వి. శ్రీరాములు: సితార్ 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 హైద్రాబాదువి వలె, 2-10 ఉ-వా, 2-20 హైద్రాబాదు వి వలె, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, కార్యక్రమ వివరణ, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 మరాఠీ శ్రోతలకు 7-00 తె-వా, 7-15 గాంధీపథ్ (ఉర్దూ), 7-30 హైద్రాబాద్ వి వలె, 7-45 కర్ణాటక సంగీత కచేరీ 8-55 ప్రస్తుతాంశం 9-00 అం-వా, 9-15 ఉ-వా. 9-30 గారడీ నాటిక 9-45 నాటిక (హిందీ), 10-15 జి. వి. శ్రీ రాములు: సితార్ 10-30 అం-వా, 10-35 వాతావరణ సూచన జనగణమన, ప్రసార సమాప్తి

హైద్రాబాద్-బి

69.42 మీ (3955 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైద్రాబాద్ ఎ వలె, 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వలె, 2-00 వాతావరణ సూచన, మాంగళ్ళ శేషరావు: వయొలిన్, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 జయభేరి రూపకం 7-45 హైద్రాబాదు ఎ వలె, 9-15 ఇండియా-టైనాభూతం 9-30 హైద్రాబాదు ఎ వలె, 9-45 కె. శాత 10-30 హైద్రాబాద్ ఎ వలె, 10-35 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 నేటి విశేషం, 7-20 గాంధీమార్గము 7-30 బలిజేపల్లి రామకృష్ణశాస్త్రి 8-00 అం-వా, 8-15 దేశభక్తి గీతాలు 8-30 హైద్రాబాద్ వలె, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం ప్రస్తుత విశేషం మన కర్తవ్యము ఫిల్మ్ సంగీతం 1-00 రేడియో కళాశాల 1-30 భారతదేశం: సైనాభూతము రూపకం, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, గ్రామలక్ష్మి గ్రామీణ స్త్రీల కార్యక్రమము నీకోసం-కాదు మనకోసం నాటిక దేశభక్తి గీతం గ్రామవాణి రుగుల రాట్నం దురాశ బుర్రకథ ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమం, గీతం విశేషాలేమిటి? చేయగల విన్నపాలు 7-30 జయభేరి రూపకం 7-45 సంగీత కచేరి 8-55 ప్రస్తుతాంశం 9-00 అం-వా, 9-15 ఇండియా-టైనాభూతం 9-30 గారడీ నాటిక 9-45 బలిజేపల్లి రామకృష్ణశాస్త్రి 10-30 అం-వా, 10-35 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి

మద్రాసు అసెంబ్లీ ఉప ఎన్నికలో కాంగ్రెసు విజయం

నంగునేరి, మే 15

మద్రాసు రాష్ట్రశాసన సభకునంగునేరి నియోజకవర్గంనుండి జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఎన్. దురైపాండ్యన్ నిన్న ఎన్నికైనట్లు ప్రకటించబడింది,

సినీతారల ప్రదర్శనలు

యిప్పటికి 80 వేలు వసూలు

హైద్రాబాదు, మే 15

జాతీయ రక్షణనిధికి రూ. 2 లక్షల మొత్తాన్ని వసూలు చేయాలన్న సంకల్పంతో యీనెల 17వ తేదీ సాయంత్రం 7 గంటలకు యిక్కడ ఫతేమైదానంలో తెలుగు సినీతారల ప్రదర్శన మేర్పాటు చేయబడినదని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖాధికారి శ్రీ నరేంద్ర లూథర్ నిన్న పత్రికా విలేఖరులకు తెలియ చేశారు.

ఈ సందర్భంలో రూ. 100లకుంచి రూ. 3 లు వరకు గల వివిధ రకాల టిక్కెట్ల అమ్మకంవల్ల మొన్నటివరకు రూ. 80 వేలు మొత్తం సమకూడిందన్నారాయన. నగరంలో యీనెల 1వ తేదినుంచి సాగిన రక్షణ సర్టిఫికెట్ల అమ్మకంద్వారా 1.75 లక్షలు లభించాయని పందరూపాయల విలువగల రక్షణ సర్టిఫికెట్ కొన్న వ్యక్తి తనకు ఉచితంగా లభించే 10 రూపాయల టిక్కెట్టుతో సినీతారల ప్రదర్శనానికి వెళ్ళే అర్హతకలిగి పుంటాడని శ్రీ నరేంద్రలూథర్ తెలిపారు.

విజయవాడ కర్నూలు నగరాలలో యీనెల 16, 18 తేదీలలో యీ సినీతారల ప్రదర్శనాలేర్పాటుచేయబడ్డాయని వీటిద్వారా రెండుచోట్లా సరుసగా రూ. 3 లక్షలు, లక్ష రూపాయలకు పైగా వసూలుచేయుటకు కృషి జరుగుతోందన్నారాయన.

హైద్రాబాదులో జరిగే ఈ ప్రదర్శనం కొరకు రూ. 15 వేలు వెచ్చించబడ్డాయని యీమొత్తం తిరిగి యిచ్చే పద్ధతిపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి అప్పుగా తీసుకోబడినదన్నారు.

హైద్రాబాదులో జరిగే తెలుగు సినీతారల ప్రదర్శనానికి రాష్ట్ర గవర్నర్ శ్రీఎస్-ఎం. శ్రీనగేశ్, ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి హాజరు కాగలరని, ఆరోజున నగరానికి విచ్చేయు భారత ఉపరాష్ట్రపతి డా॥ జాకిర్‌హుస్సేన్‌ను కూడ దీనికి రావలసిందని కోరటం జరుగుతుందని రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ డైరెక్టర్ తెలియజేశారు,

తెలుగు సినీతారల ప్రదర్శనం సందర్భముగా ఒక ప్రత్యేకసంచిక విడుదలచేసి దాని ప్రతులను విరివిగాఅమ్మి తద్వారా రక్షణనిధికి మరికొంత ధనము సేకరించుటకయి కృషి జరుగుతోందన్నారు. ఈ సంచికలో ప్రచురించబడే ప్రకటనల నిమిత్తం యింత వరకు రూ. 37వేలు వచ్చాయని ఆయన చెప్పారు.

రాష్ట్రపతి డా॥రాధాకృష్ణ కాందహార్ ప్రయాణం

జహీర్‌పాకు గౌరవ పూర్వకముగా విందు

కాబూల్, మే 15

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణ కాందహార్‌కు వెళ్ళబోతూ నిన్న ఆఫ్గన్‌రాజు జహీర్‌షాకు చిల్‌స్టోన్ ప్యాలెస్‌లో గౌరవ పూర్వకముగా విందుచేశారు. ఆఫ్గన్ ప్రధాని మహ్మద్ యూసుఫ్ తదితరప్రముఖులూ యీ విందుకు హాజరైనారు.

ఈ సందర్భముగా ప్రసంగిస్తూ డా॥ రాధాకృష్ణ కాబూల్ ప్రజలను, రాజు జహీర్‌షాను అభినందించారు. జహీర్‌షా కృతజ్ఞతలు తెలుపుతూ ఇండియాతో ఆఫ్గనిస్థాన్ స్నేహసంబంధాల్ని పేర్కొన్నారు. రాష్ట్రపతికి జహీర్‌షా తన చిత్రాన్ని, ఆఫ్ఘన్ సంచారజాతుల జీవితాన్ని ప్రతిబింబించే చిత్రకళాఖండాన్ని బహూకరించారు, రాణి కూడా తన శుభాకాంక్షలను పంపింది.

కాబూల్ మేయర్ ప్రత్యేకమైన విలువగల రాతితో తయారుచేయబడిన ఒక ఇంక్‌స్టాండ్‌ను రాష్ట్రపతికి బహుమానముగా అందజేశారు. పబ్లిక్ స్టేడియంలో ఏర్పాటుచేయబడిన పౌరసన్మానసభలో యీ బహుమానం ఇవ్వబడవలసి ఉందిగాని తీవ్ర వర్షాల వల్ల ఆ సమావేశం జరుగలేదు,

కేంబ్రిడ్జికి పర్ణకలహ వాతావరణ విస్తరణ

కేంబ్రిడ్జి (మేరియాలాండ్), మే15

అలబామాలోని బర్మింగ్‌హాం నగరంలో యిటీవల సంభవించిన వర్ణ కలహాలవంటివే క్రమంగా కేంబ్రిడ్జి నగరానికి కూడా వ్యాపించాయి.

గతరాత్రి 50సీగ్రోలు స్థానికవైలు మీదికి దాడినడిచారు. అంతకుముందు ఒకసినిమాహాల్లో వర్ణ చట్టాన్ని ధిక్కరించి తెల్లవారికి నిర్ణీతమైన ప్రదేశంలో కూర్చోటానికి ప్రయత్నించిన 14గురు నీగ్రోలను అరెస్టుచేసి జైల్లో ఉంచారు. ఆ నీగ్రో నిర్బంధితుల్ని విడుదల చేయాల్సిందిగా కోరుతూ 50మంది నీగ్రోలు గతరాత్రి జైలు వద్దకునడిచారు. పోలీసులు వచ్చి పరిస్థితిని అదుపులో ఉంచారు.

బర్మింగ్‌హాం నగరంలో కుదిరిన కలహ విరమణ ఒప్పందం ఇరుపక్షాలకూ అనిష్టంగానే కొనసాగుతునట్లు మనస్సుల్లో కలతల తీవ్రత తగ్గనట్లు తెలుస్తున్నది.

ప్రకటన

భారత ప్రభుత్వ జాతీయ స్కాలర్‌షిప్పు ఋణాల పథకం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం

1963-64 వ సంవత్సరం నుంచి భారత దేశమంతటా అమలు పరిచేందుకై భారత ప్రభుత్వ విద్యామంత్రిత్వ శాఖ జాతీయ స్కాలర్‌షిప్పు ఋణాల పథకాన్ని రూపొందించింది.

1. ఆంధ్రప్రదేశ్‌కు స్కాలర్ షిప్పుల కేటాయింపు:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దిగువ సంఖ్యలో స్కాలర్ షిప్పులు కేటాయించబడినాయి:

1. మెట్రిక్యులేషన్ అనంతర దశ	....	974
2. ఇంటర్మీడియేట్ అనంతర దశ	....	64
3 పోస్టుగ్రాడ్యుయేటు దశ	....	126

2. వివిధ దశల క్రింద ఋణాల గరిష్ఠ పరిమితులు:

1. పై పథకంక్రింద దిగువ పేర్కొన్న వివిధ విద్యాదశలకు వాటికి ఎదురుగా తెలిపిన గరిష్ఠ పరిమితుల మేరకు వడ్డీ లేకుండా స్కాలర్‌షిప్పు ఋణాలు ఇవ్వబడతాయి:

(ఎ)	ప్రీ-యూనివర్సిటీ, ప్రీ-ప్రొఫెషనల్, ఇంటర్ మీడియెట్, బి. ఏ., బి. ఎస్సి., బి. కామ్ లేక వీటికి సమానమైన పరీక్షలు	సం॥రానికి రు. 720
(బి)	ఇంజనీరింగ్, టెక్నాలజీలలో డిప్లొమా కోర్సులు ఇతర వృత్తి విద్యాకోర్సులు.	,, ,, 720
(సి)	ఇంజనీరింగ్, టెక్నాలజీ, మెడిసిన్‌లలో ప్రథమ డిగ్రీ కోర్సులు.	,, ,, 970
(డి)	ఇంజనీరింగ్, టెక్నాలజీ, మెడిసిన్‌లు మినహా ఇతర విషయాలలో వృత్తి విద్య ప్రథమ డిగ్రీ కోర్సులు.	,, ,, 720
(ఇ)	ఎం. ఏ., ఎం. ఎస్సి., ఎం. కామ్. లేక వాటికి సమానమైన పరీక్షలు	,, ,, 900
(ఎఫ్)	ఇంజనీరింగ్, టెక్నాలజీ, మెడిసిన్‌లలో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులు.	,, ,, 1150
(జి)	సాంకేతికం కాని విషయాలు లేక ఇంజనీరింగ్ టెక్నాలజీ, మెడిసిన్‌లు మినహా ఇతర విషయాలలో పోస్టు గ్రాడ్యుయేట్, డిగ్రీ / డిప్లొమా కోర్సులు.	,, ,, 900
(హెచ్)	ఇంజనీరింగ్, టెక్నాలజీ, మెడిసిన్‌లు మినహా ఇతర విషయాలలో పి. హెచ్.డి./డి. ఎస్. సి.	,, ,, 1500
(ఐ)	ఇంజనీరింగ్, టెక్నాలజీ, మెడిసిన్‌లలో పి. హెచ్. డి. / డి. ఎస్. సి., మెడిసిన్‌లో ఎం. డి. / ఎం. ఎస్.	,, ,, 1750

3. అర్హతలు:

1. భారత జాతీయులకు మాత్రమే ఈ స్కాలర్ షిప్పులు లభిస్తాయి.

2. 1963 మార్చి / ఏప్రిల్ లో జరిగిన పరీక్షలలో ప్రథమ శ్రేణిలో గానీ లేక మొత్తంమీద కనీసం 60 శాతం మార్కులు పొందికానీ ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ పథకంక్రింద స్కాలర్‌షిప్పు ఋణాలు పొందడానికి అర్హులవుతారు. అయితే అట్టి విద్యార్థుల తల్లిదండ్రులకు / సంరక్షకులకు అన్ని వనరులద్వారా లభించే వార్షిక ఆదాయం రు. 6,000/-లకు మించకుండా వుండాలి. 1962 వ సంవత్సరంలో పరీక్షకెగ్గి ఆర్థిక లోపంవల్ల పై చదువు కొనసాగించలేకపోయిన అభ్యర్థులకొరకు 15 శాతం అవార్డులు ప్రత్యేకింపబడతాయి.

3. దిగువ పేర్కొన్న వాటిలో ఏదైన పథకంక్రింద స్కాలర్‌షిప్పులు పొందుతున్న విద్యార్థులకు వీటిని పొందే అర్హత వుండదు:-

(ఎ) జాతీయ స్కాలర్‌షిప్పుల పథకం.

(బి) భారతదేశంలో పోస్టు మెట్రిక్యులేషన్ విద్యాభ్యాసానికై మెరిట్ స్కాలర్‌షిప్పుల పథకం.

(సి) జాతీయ స్కాలర్‌షిప్పుల పథకానికి నిర్దేశించిన పేట్లకు సమానముగా గానీ లేక అధికంగా గానీవున్న కేంద్ర ప్రభుత్వ, రాష్ట్రప్రభుత్వ, విశ్వవిద్యాలయ లేక ప్రైవేటుసంస్థయొక్క ఏదైనా ఇతర స్కాలర్‌షిప్పుల పథకం.

4. పూర్తి సమయం ఉద్యోగిగావున్న అభ్యర్థులకు వీటిని పొందే అర్హత వుండదు.

5. ఉద్యోగస్తులకొరకు ఉద్దేశించిన సాయంకాలాలలో గానీ లేక కరెస్పాండెన్స్ కోర్సుద్వారాగానీ విద్యాభ్యాసం చేయగోరే అభ్యర్థులు కూడా అనర్హులే.

4. పథకం పర్తింపు:

ఆర్ట్సు, సైన్స్, కామర్స్, ఇంజనీరింగ్, టెక్నాలజీ, వైద్యం, వ్యవసాయం, న్యాయ శాస్త్రం, విద్యావిషయాలలో పరిగణింపబడిన ఏదైనా ఉదయం పనిచేసే విద్యాసంస్థలలో రెగ్యులర్ పూర్తి సమయం కోర్సులు చదవడానికి మాత్రమే ఈ స్కాలర్‌షిప్పు ఋణాల పథకం వర్తిస్తుంది.

5. దరఖాస్తులను దాఖలుచేసే విధానం:

ఇతర వివరాలను, విడి దరఖాస్తు ఫారాలను రాష్ట్రంలోని జిల్లా విద్యాశాఖాధికారుల, విద్యాశాఖ ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టర్లు, బాలికల పాఠశాలల ఇన్‌స్పెక్ట్రెసెస్ కార్యాలయాలనుంచి పొందవచ్చని అభ్యర్థులకు తెలియజేయబడుచున్నది. దరఖాస్తు ఫారాలను సక్రమంగా పూరించి అవసరమైన పత్రాలను వాటితో జతపరిచి మామూలు ఏదైనా విద్యాసంస్థలో ఇదివరకే ప్రవేశం పొందినట్లయితే ఆయా విద్యాసంస్థల అధికారుల ద్వారా హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ డైరెక్టరు కార్యాలయానికి 1963 ఆగస్టు మొదటి తేదీనగాని అంతకు పూర్వ గానీ దాఖలు చేయాలని అభ్యర్థులకు సూచింపబడుతున్నది. ఏదైనా విద్యాసంస్థలో ప్రవేశం పొందని అభ్యర్థులు తమ దరఖాస్తులను హైదరాబాదులోని విద్యాశాఖ డైరెక్టరుకు నేరుగా పంపవచ్చు. ఈ రెండవ విధంగా దరఖాస్తు దాఖలు చేసిన సందర్భాలలో అభ్యర్థులు తమ జాయినింగ్ రిపోర్టులను విద్యాశాఖ డైరెక్టరుకు 1963 ఆగస్టు 31వ తేదీనాటికి పంపాలి. నిర్ణీత గడువు తరువాతచేరే దరఖాస్తులు పరిశీలింపబడవు. సక్రమంగాలేని దరఖాస్తులనుకూడా పరిశీలించడం జరుగదు.

6. ఫలితాల వెల్లడి:

అభ్యర్థుల ఎన్నిక ముగిశాక ఎన్నిక చేయబడిన అభ్యర్థుల పేర్లు ప్రసిద్ధ వార్తాపత్రికలలో ప్రకటించబడతాయి. అభ్యర్థి ఎన్నిక, మంజూరైన ఋణం మొత్తం, చెల్లింపు విధానాలను గురించి ఎన్నికైన అభ్యర్థులకు వ్యక్తిగతంగా తెలియజేయబడుతుంది.

7. ఋణం తిరిగి చెల్లింపు:

స్కాలర్‌షిప్పు పొందిన వ్యక్తి డబ్బు సంపాదించడం ఆరంభించిన ఒక సంవత్సరం తరువాతనుంచి ఋణం తిరిగి చెల్లింపు మొదలవుతుంది. అభ్యర్థి ప్రత్యక్ష శిక్షణ కాలంలో పొందే మొత్తాలు రాబడిగా పరిగణింపబడవు. నిబంధనావళిలో నిర్దేశించిన ప్రకారం వేలసరి వాయిదాలలో ఋణం మొత్తం తిరిగి చెల్లింపు జరుగుతుంది.

ఈ పథకానికి సంబంధించిన నియమనిబంధనల ముద్రిత ప్రతులు ఢిల్లీ పాత సెక్రటేరియేట్‌లోని పబ్లికేషన్స్ మేనేజరు వద్దనుంచికానీ, కొత్త ఢిల్లీ థియేటర్ కమ్యూనికేషన్ బిల్డింగ్‌లోని విద్యామంత్రిత్వశాఖ (ప్రచురణ విభాగం) నుంచికానీ ఖరీదు చెల్లించి పొందవచ్చు.

డాకర్ మహమూద్

ప్రభుత్వ ఉప కార్యదర్శి.

ఒకే రాత్రి మీరు కనీవినీ ఎరుగని మహత్తర ప్రదర్శనలు

తెలుగు చిత్రరంగంలోని మేటితారాగణం

సమర్పించుచున్న కార్యక్రమాలు:

విజయవాడ 16-5-63 (గాంధి మున్సిపల్ హైస్కూల్)
హైద్రాబాద్ 17-5-63 (ఫతేమైదాన్)
కర్నూల్ 18-5-63 (కాశిరెడ్డి వెంకటరెడ్డి మహిళా కళాశాల)

కార్యక్రమములన్నియు సరిగా సా॥ 7-0 గం॥ ప్రారంభమగును

దిగువ ప్రదర్శనలు రూడ కార్యక్రమంలో గలవు

పరిచయం: శ్రీ ఎన్. టి. రామారావు

"దేశంకోసం" (నాటిక)
రచన: పింగళి నాగేంద్రరావు
నటీనటులు:
శ్రీ ఎ. నాగేశ్వర్రావు, జయంతి, కుమారి కృష్ణకుమారి, శ్రీమతి సూర్యకాంతం, శ్రీ ఎం. లింగమూర్తి, శ్రీ టి.వి.రమణారెడ్డి, శ్రీ మిక్కిలినేని.

"అజ్ఞాత వీరులు" (నాటిక)
రచన: పాలగుమ్మి పద్మరాజు
నటీనటులు: శ్రీ ఎన్. వి. రంగారావు, శ్రీమతి సావిత్రి, శ్రీమతి కన్నాంబ, శ్రీ కె. జగ్గయ్య.

"రక్తతర్పణ" (నాటిక)
రచన: శ్రీ కె. జగ్గయ్య
నటీనటులు: శ్రీ కె. జగ్గయ్య, కుమారి జమున, శ్రీ గుమ్మడి, శ్రీపద్మనాభం, శ్రీమతి లక్ష్మీరాజ్యం.

"దొంగాటకం" (నాటిక)
నటీనటులు:
శ్రీ రేలంగి, పేకేటి, శ్రీమతి గిరిజ.

"దేశభక్తి" (నాటిక)
నటీనటులు:
శ్రీ కాంతారావు, శ్రీ రాజనాల, శ్రీ సత్యనారాయణ.

నృత్య ప్రదర్శనం: శ్రీమతి రాజసులోచన * మ్యూజిక్ ప్రదర్శనం: శ్రీ టి. వి. రమణారెడ్డి
* పాటలు: శ్రీ ఘంటసాల, శ్రీ కె. రఘురామయ్య

వసూలైన మొత్తం జాతీయరక్షణ నిధికి పంపబడును

హాయిద్రాబాద్‌లోని ప్రదర్శనకు ప్రవేశ రుసుము: రు. 100/- రు. 25/- రు. 10/- రు. 5/- రు. 3/-

పోస్టాఫీసుల నుండి 1—5—1963 తరువాత టికెటుకు 10 రెట్లు విలువగల జాతీయ రక్షణ సర్టిఫికెట్లు కొన్నవారికి టికెట్లు ఉచితముగా లభించును.

పోస్టల్ అధికార్లచే హైద్రాబాదు ఫతేమైదాన్ నందు తెరువబడిన ప్రత్యేక కౌంటర్ వద్ద రక్షణ సర్టిఫికెట్లు కొనవచ్చును.

హైద్రాబాద్ ఫతేమైదాన్‌లోని, ఉత్సవ కార్యాలయం నుండి టికెట్లు కొనవచ్చును. టెలిఫోన్ నెం: 35468.

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పౌరరక్షణ సంఘంచే ఉత్సవం నిర్వహించబడును.

సరిక్రొత్త డిజైనుగల రేడియో...

నేషనల్ ఎక్కో మోడలు యు-755

మీకు ఎక్కువ ప్రవాసానందమును కలిగిస్తుంది!



మోడలు యు-755:
ఎస్/డి సెట్. 6 వాల్వులు, 3 బ్యాండులు, టోన్ కంట్రోలు.
మోడలు డి-755: డ్రై బ్యాటరీ సెట్. 5 వాల్వులు, 3 బ్యాండులు. ధర రు. 355.00
ఎక్కో సైడ్ డ్యూటీలో సహా; స్థానిక పన్నులు అదనము

నేషనల్-ఎక్కో రేడియోలు శ్రేష్ఠమైనవి... అవి మూన్ సూనెట్ చేయబడినవి!

GBA నేషనల్ రేడియో డి అప్లయన్సెస్ లిమిటెడ్
బొంబాయి · కలకత్తా · మద్రాసు · ఢిల్లీ · పాట్నా · బెంగుళూరు · సికిందరాబాదు

ప్రత్యేకాధికారం పొందిన డీలర్లు:

(1) కాశీదాస్ రేడియోస్
సుల్తాన్‌బజార్, హైదరాబాద్, ఫోన్: 4594:

(2) కాశీదాస్ బి. పురోహిత్
6642, శాస్త్రిరోడ్, సికింద్రాబాద్, ఫోన్: 7292.

12 వ సంయుక్త వారం

నిర్మాత: డి. మధుసూదనరావు బి. ఏ.
దర్శకత్వం: ఆదుర్తి సుబ్బారావు.

దీపక్ హైదరాబాద్ ఆటలు: 2-30, 6-00, 9-30.
అంజలి సికిందరాబాద్ ఆటలు: 2-30, 6-15, 9-30.

అడ్వాన్సు బుకింగ్ ముమ్మరంగా సాగుచున్నది.

మొదలు, చివరలను తప్పక చూడండి

రేపు మ॥ 12-15 నుండి విడుదల

బి. ఆర్. ఫిలిమ్స్:

గృహప్రవేశం

నిర్మాత అండ్ దర్శకుడు: బి. ఆర్. ఛోప్రా.
సంగీత: ర వి.

సంభాషణలు: అక్తర్ — వుల్-ఇమాన్.

తా: అశోక్‌కుమార్, మాలాసిన్హా, సునీల్‌దత్, శశికళ, నానాపాల్సీకర్.

దిల్‌షాద్ హైదరాబాద్ & అజంతా సికింద్రాబాదు

ప్రతిరోజు 4 ఆటలు:
12-15, 3-15, 6-30, 9-30.

—మూవీస్ ప్రయివేట్ లిమిటెడ్ విడుదల.

Edited Printed Published by N. Narothim Reddy M. A. for the Golkonda Publications Ltd at Golkonda Printingpress Hyderabad (A. P.)

ప్యారిస్‌లో శ్రీమతి ఇందిరాగాంధికి గౌరవవిందు

ప్యారిస్ మే 15

ఫ్రాన్స్‌లోని "శోంటా క్లబ్" నిన్న సాయంత్రం శ్రీమతి ఇందిరాగాంధి గౌరవార్థం విందు చేసింది. ఇది స్త్రీలకు సంబంధించిన రోటరీ క్లబ్ వంటిది.

యునెస్కో కార్యవర్గ కార్యకర్తలతో శ్రీమతి ఇందిరాగాంధి 10 దినాలుగా ప్యారిస్‌లో ఉంటున్నారు. ఆమె రేపు ఢిల్లీకి తిరుగు చేరుతారు.

మెసర్స్ కల్వసూర్యనారాయణ
ఉస్మాన్‌గంజ్ అండ్ కమీషన్ ఏజంటు
ఫోన్ నెం. 41412 (42262)

హైదరాబాద్, మే 15

(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు.	
పొలకులు బియ్యం	52-00 53-75
గుజ్జలు	55-00 57-00
నెం 19 నెంబర్లు	50-00 56-00
దొడ్డు బియ్యం	47-00 51-50
బసంగి	49-00 52-00
నానకరాంలు	52-00 56-00
బంగారు తీగెలు	64-00 66-00
గొట్టె బియ్యం	43-00 45-00
24 నెంబర్లు	66-00 68-00
ఎస్. కె. కె. బియ్యం	65-00 66-00
కొత్త సాంబర్లు	58-00 66-00
పాత సాంబర్లు	64-00 76-00
కుసుమ బియ్యం	59-00 60-00
పచ్చజొన్నలు	31-00 36-00
చట్టిజొన్నలు	29-00 32-00
తెల్లజొన్నలు	40-00 45-00
పసుపు	140-00 145-00
కందులు పెద్దవి	57.00 58-00
కందులు చిన్నవి	52-00 53-60
మినుములు	68-00 70-00
సెనగలు	44-50 45-50
పెసలు	44-00 50-00
ఉలవలు	30-00 32-00
బెల్లం	70-00 85-00
మిరపకాయలు	175-00 280-00
చింతపండు	54-00 75-00
ఉల్లిగడ్డ	10-00 15-00
యెల్లిగడ్డ	60-00 85-00
తెల్లనువ్వులు	90-00 100-00
ఆముదాలు	51-00 53-00
ధనియాలు	70-00 72-00
కుసుమలు	42-00 43-00
ఇలాతిపల్కు పెద్దది	99-00 100-00
ఇలాతిపల్కు సం॥ 18	68-00 70-00
బన్సి గోధుమలు	58-00 68-00
శర్బతి గోధుమలు	50-00 57-00
కంది పప్పు పెద్దది	82-00 83-00
కంది పప్పు చిన్నది	72-00 75-00
సెనగ పప్పు	56-00 54-00
మినుప పప్పు	100-00 102-00
పెసరపప్పు	68-00 70-00
ఉల్కూనూనె 10 కిలో	17-15 17-50
కల్నిపిండి	25-50 26-00
అనుములు	34-00 00-00
పత్తిగింజలు	32-00 33-00

సమితిలో 111వ సభ్య దేశంగా కువైత్

న్యూయార్క్, మే 15

ఐక్యరాజ్య సమితి ప్రత్యేక సమావేశంలో నిన్న కువైత్ సమితిలో 111 వ సభ్య రాష్ట్రంగా చేర్చుకోబడింది,

ఐక్యరాజ్య సమితి ప్రత్యేక సమావేశం సమితి ఆర్థిక సమస్యల్ని పరిష్కరించుకొనే ఉద్దేశంతో జరుగుతున్నది. సమితి చరిత్రలో యిలా ప్రత్యేక సమావేశాలు జరుగడం ఇది నాలుగోసారి. ఐక్యరాజ్య సమితి వివిధ సమస్యలు తీవ్రరూపం దాల్చుతున్నప్పుడు లోక్యం తీసుకొని శాంతి స్థాపనకు చేసిన కృషికై జరిగిన ఖర్చులకు సభ్య దేశాలు విరాళాలు ఇవ్వాలని సూచించినప్పుడు అనేక దేశాలు తమ విరాళం తాము అందజేయకుండా నిరాకరించిన పరిస్థితుల్లో ఆర్థిక వ్యవహారాల పరిశీలన అవసరమైనందున సమితి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయబడింది.

గత సంవత్సరం ఐక్యరాజ్య సమితి అధ్యక్షుడు మహ్మద్ జఫరుల్లాఖాన్ యీ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశాడు. ఈ సమావేశానికి కూడా ఆతడే అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డాడు.

కువైత్‌కు సమితి సభ్యత్వం యివ్వాలని ఒక తీర్మానాన్ని కోస్టారికా, ఈక్వడార్, గినీ, హంగరీ, ఇండియా, ఐర్లెండ్, జోర్డాన్, లైబేరియా, పాకిస్తాన్, సౌదీ అరేబియా, సీరాలియోన్, సోమాలియా, సూడాన్, టునీషియాలు ప్రతిపాదించాయి. తీర్మానం ఆమోదింపబడి కువైత్ సమితిలో 111 వ సభ్య దేశంగా చేర్చుకోబడింది.

ఐక్యరాజ్య సమితి విశ్వజనీనతకు కువైత్ సభ్యత్వం మరొక మురడుగు అని జఫరుల్లాఖాన్ అన్నాడు.

భారత ప్రతినిధి శ్రీ బి. ఎన్. చక్రవర్తి ఐక్యరాజ్య సమితిలో కువైత్ గమనీయమైన సమర్థవంతమైన పాత్రను నిర్వహించగలదని ఆశించారు.

ఒహియో యూనివర్సిటీలో రాజస్థాన్ ముఖ్యమంత్రి

కొలంబస్ (ఒహియో), మే 15

రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా. వ్యవసాయమంత్రి శ్రీ నాథోరాంమిర్దాలు నిన్న ఒహియో స్టేట్ యూనివర్సిటీకి చెందిన వ్యవసాయ కళాశాలను సందర్శించారు.

రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ సుఖాడియా మే 8న శాన్‌ఫ్రాన్సిస్కోకు వచ్చారు. ఫిలడెల్ఫియాలో గల ఫ్రెండ్స్ ఆఫ్ ఇండియా కమిటీ ఆధ్వర్యాన పిలిపర్యటన ఏర్పాటు చేయబడింది.

వ్యవసాయ కళాశాలజీన్ డా॥ రాయ్‌కోట్ మన్ వెంటరాగా రాజస్థాన్ ముఖ్యమంత్రి, వ్యవసాయమంత్రులిరువురూ వివిధ లేబరేటరీల్ని సందర్శించారు. డయరీ టెక్నాలజీని కూడ అవగాహన చేసుకున్నారు.

(మొదటిపేజీ తరువాయి)

పెద్ద పెండ్యాల్

పెద్దపెండ్యాల్‌లో శ్రీ కొండా లక్ష్మణ్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సకలజనీరంగ సభలో శ్రీ సంజీవయ్య మాట్లాడుతూ, చైనాకు యిండియా ఎన్నోవిధాల మేలుచేసినప్పటికీ, మిత్రదేశంపై దాడి సల్పిందని అన్నారు.

విజాతీయ భక్షణలపట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని రఘురామయ్య ఇక్కడ అన్నారు.

శ్రీ టి. హయగ్రీవాచారి మాట్లాడారు. తెలంగాణ జిల్లాలలో ఉభయనాయకులు పర్యటిస్తున్నందుకు అయన హర్షాన్ని వెలిబుచ్చారు.

సాయిపేట

నూజి నాయకుడు సొట్టర్ అడుగు జాడలలో చైనా నడుస్తున్నదని శ్రీ కొత్త రఘురామయ్య వరంగల్ జిల్లాలోని సాయిపేట బహిరంగ సభలో అన్నారు. మాజీ మంత్రి వి.బి. రాజు అధ్యక్షత వహించారు, పది ఏమైనప్పటికీ, కష్టపడి సంపాదించుకున్న స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకోవాలని కేంద్ర మంత్రి అన్నారు.

కులమత ప్రాతిపదికపై ఆలోచించే బదులు. తాము కేవలం భారతీయులుగా ప్రజలు ఆలోచించాలని శ్రీ సంజీవయ్య అన్నారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు, కేంద్రమంత్రి పర్యటన జరుపుతున్నందుకు తెలంగాణ ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారని శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ అన్నారు.

యెల్లారెడ్డిలో

ఇక్కడ యెల్లారెడ్డిలో ఏడు ఫర్లాంగుల పొడవున రోడ్డుకు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య ప్రారంభోత్సవం చేశారు. ఈ రోడ్డు నిర్మాణ వలంటీర్ దళాలు నిర్మించాయి.

దేశాన్ని పటిష్టము చేయడానికి యువకులు, వలంటీర్లు సంఘటితంగా కృషి చేయాలన్నారు. ఆయన వెంట శ్రీ కొత్త రఘురామయ్య, గొట్టిపాటి బ్రహ్మయ్య, వి. బి. రాజు తదితరులు ఉన్నారు.

నల్లగొండలో

భారతదేశం చిరకాలము పశ్చిమ దేశాల సైనిక సహాయంపైన ఆధారపడజాలదనీ, రక్షణాసరంజాములను ఎదుర్కొనడానికై బలమైన సంపదను సేకరించే బాధ్యత ప్రజలు వహించాలని ఆయన అన్నారు.

ఈ సభకు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. శ్రీ కొత్త రఘురామయ్య కూడా మాట్లాడారు.

రక్షణోత్పత్తికి అధిక ప్రాధాన్యం ఇవ్వడమే కాక, ప్రణాళిక పథకాలను ప్రజలు అమలు పర్చాలని శ్రీ సంజీవయ్య అన్నారు. చైనా అనుకూల వర్గాలను కనిపెట్టి చూస్తుండాలని కూడా ఆయన హెచ్చరించారు.

పాత సన్మానంతో సహా అనేక సన్మాన పత్రాలు నాయకులకు సమర్పించబడినవి. శ్రీ రఘు రామయ్య భారత సైనికులు ప్రదర్శిస్తున్న అపూర్వ సామాన్యతను పేర్కొని, బహుమతులు అర్పించారు.

సూర్యాపేటలో

ఇక్కడ 1961లో శంకుస్థాపన చేయబడ్డ హరిజనకాలనీ ఇంతవరకు పూర్తి కాలేదన్న విషయం తెలుసుకొని రక్షణోత్పత్తి శాఖా మంత్రి రఘురామయ్య ఆశ్చర్యాన్ని వెలిబుచ్చారు.

ఈ విషయాన్ని శ్రీ సంజీవయ్యకు, రఘురామయ్యకు సమర్పించిన సన్మాన పత్రంలో పేర్కొనబడి ఉంది.

సంతీవనగర్ హరిజన్ కాలనీ ప్రాంతీయులు ఈ సన్మాన పత్రాన్ని సమర్పించారు.

మరిపెడ గ్రామంలో

మరిపెడ గ్రామములోని లంబాడీలు ప్రదర్శించిన నృత్యాన్ని శ్రీ సంజీవయ్య, కొత్త రఘురామయ్య తిలకించారు. రాష్ట్ర ప్రభుత్వము సహకారముతో లంబాడీల నృత్యాన్ని అభివృద్ధి పరచడానికి కృషి చేయాలని కేంద్ర మంత్రి అన్నారు. కాంగ్రెసు అధ్యక్షుడు, ఇతర నాయకులు వారితో కలిసి ఫొటో తీయించుకున్నారు.

ప్రభుత్వముసుండి పెక్కు విధాల సహాయాన్ని, సదుపాయాలను పొందడానికి వీలుగా కొండజాతి ప్రజల జాబితాలో లంబాడీలచేర్చేవిషయాన్ని కేంద్ర హోంమంత్రి దృష్టికి తీసుకవచ్చానని సానుభూతితో పరిశీలించగలనని హోంమంత్రి చెప్పారని శ్రీ కొత్త రఘురామయ్య వెల్లడించారు.

వరంగల్‌లోని పాకీవాళ్ళ దేశభక్తికి సంజీవయ్య ప్రస్తుతి

వరంగల్ పట్టణ పురపాలక సంఘానికి చెందిన పాకీవాళ్ళు ప్రదర్శించిన దేశభక్తి, వివాహధర్మంపట్ల వారికి గల నిజాయితీని శ్రీ సంజీవయ్య ఇక్కడి బహిరంగసభలో మాట్లాడుతూ ప్రస్తుతించారు.

హైదరాబాదులో ఉపరాష్ట్రపతి మూడు రోజుల మకాం

న్యూఢిల్లీ, మే 15

హైదరాబాదు, మద్రాసుల అధికారిక పర్యటనకు ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హొసేన్ శుక్రవారము 17 వ తేదీ బయలుదేరుతున్నారు. హైదరాబాదులో వీరు మూడురోజులు గడుపుతారు. వీరు 17వ తేదీన ఫిలిం వారల ఉత్సవానికి, ఆంధ్రమహిళా సభ నూతన భవనానికి ప్రారంభోత్సవము జరుపుతారు. 18 వ తేదీన యూనివర్సిటీ ఆవరణలో ఎన్.సి.సి. క్యాంపును చూస్తారు. మే 19వ హైదరాబాదు నుండి మద్రాసుకు వెళ్ళుతారు. అక్కడినుండి 23వ తేదీ ఢిల్లీ వెళ్ళిపోతారు.

నిధికి పాకీవాళ్ళచే 70 వేల విరాళం

పాకీవాళ్ళు ఎంతో ఉత్సాహంతో తమ వేతనాలనుండి 70 వేల రూపాయలు రక్షణనిధికి విరాళ మిచ్చారని ఆయన అన్నారు.

వరంగల్ పట్టణ పురపాలకసంఘం పంపించిన సన్మాన పత్రానికి శ్రీ సంజీవయ్య జవాబు చెబుతూ పై విధముగా అన్నారు.

సెంట్రల్ రైల్వే వేళల పట్టిక మార్పు

సెంట్రల్ రైల్వే వేళల పట్టిక 1-10-1963నుండి మార్చబడును. రైల్వే వేళలు, జంక్షన్ స్టేషన్లలో మార్పులకొరకు ప్రజల నుండి సలహాలు కోరబడుచున్నవి. మీరు పంపే సూచనలను అవసరముగా పరిశీలించుటకు తగినకారణములను కూడా తెలియపరచవలెను. సలహాలను చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్, సెంట్రల్ రైల్వే, బొంబాయి వి. టి. మరియు సంబంధించిన డివిజనల్ సూపరింటెండెంటుకు 20-5-1963 లోపు అందజేయవలెను. ఉత్తరములు/కవర్లపైన "ట్రైన్ టైమ్ సలహాలు" అని పేర్కొనవలెను.

సికిందరాబాద్ ప్రాంతములోని సబర్బన్ రైళ్ళకు సంబంధించిన సలహాలు డివిజనల్ సూపరింటెండెంట్, సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్‌కు పంపవలెను.

లైట్ అండ్ పవర్‌కు

ఆలిండ్ కేబుల్స్

అల్యూమినం ఇండస్ట్రీస్ లిమిటెడ్

కండాల (కేరళ)

వారి చే తయారుచేయబడినవి

అధికారం పొందిన డీలర్లు:

ఓరియంటల్ ఏజన్సీస్

153, ఇండస్ట్రియల్ రోడ్,
సికింద్రాబాద్, ఫోన్: 72739.
100/3 మున్సిపల్ ఆఫీసురోడ్, విజయవాడ: ఫోన్: 1249.
(SABA)

భరణీ పిక్చర్స్

రేపు సా॥ 2-30 గం॥ కు మ్యాట్నీతో

చలనచిత్రోత్సవం ప్రారంభం

రహత్ మహల్ - హైదరాబాద్.

తెలుగు చలనచిత్ర పరిక్రమలో ప్రముఖస్థానం వహించిన భరణీ పిక్చర్స్ మీకు నచ్చిన కొన్ని చిత్రములతో చిత్రోత్సవ సప్తాహాన్ని నిర్వహిస్తున్నది.

అనేక ఆదర్శనీయ పాత్రలలో మీ అభిమాననటి "భానుమతి" ని చూచుటకు సదవకాశం.

17-5-63 శుక్రవారం

1. చండీరాణి



2. బాటసారి — 18 మరియు 19-5-63
3. పరువు కావాలి — 20-5-63
4. చింతామణి — 21-5-63
5. విప్రనారాయణ — 22 మరియు 23-5-63.

—నవయుగ.

4 వ సంయుక్త వారం

వాల్టా ప్రొడక్షన్స్:

పరువు ప్రతిష్ఠ

కలర్ స్కోప్ ఫ్లైరెక్షన్
మాటల సారం అప్పారావు.
సంగీత: పెండ్యాల నాగేశ్వరరావు.

సాగర్ - హైదరాబాదు ప్యారడైజ్ - సికింద్రాబాదు

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30.

మరియు లక్ష్మి - వరంగల్ ప్రభాత్ - ఖమ్మంపెట్లు

—పూర్ణా పిక్చర్స్ రిలీజ్.

జంటనగరములలో రేపు ఉ॥ 11-0 గం॥ ప్రారంభం

వివాహితుల సమస్యల చిత్రించిన ఉత్తమ కుటుంబ గాథా చిత్రం

అనుపమ ఫిలిమ్స్:

ఇరుజోడు

-: తెలుగు :-

దర్శకత్వం: లిలీ
సంగీత: పెండ్యాల

★ జగ్గయ్య, జమున, గుమ్మడి, పద్మనాభం, చలం, సి. వి. యస్. శర్మ, అల్లు రామలింగయ్య, సూర్యకాంతం, హేమలత, మాలతి, లక్ష్మీకాంతమ్మ, * క్రొత్తవారి మంచి మాట.

కమల్ టాకీసులో మే 17, 18, 19 తేదీలు ఉ॥ 11-00 గం. ప్రత్యేక ఆట.

కమల్ - (హైదరాబాదు) రాజేశ్వర్ - (సికింద్రాబాదు)

శుక్ర, శని, ఆది 4 ఆటలు: ఉ॥ 11-00, 2-30, 6-00, 9-30 గం॥
ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

మరియు శ్రీరామా - వరంగల్ శ్రీప్రభాత్ - నిజామాబాద్

—పూర్ణా పిక్చర్స్ రిలీజ్.

ప్రకటన

సికింద్రాబాదు కంటోన్మెంట్ పరిహద్దులలోగల ఇండ్లు, భవనములు, స్థలములన్నింటికి పన్ను విధించుటకు కంటోన్మెంట్ బోర్డు ప్రతిపాదించబడినది. ప్రతిపాదించబడిన పన్నుల వివరములన్నియు కంటోన్మెంట్ బోర్డు కార్యాలయములోను, కంటోన్మెంట్ ఆస్పత్రులు: (1) పికెట్, (2) బోయిన్‌పల్లి, (3) తిర్మల్‌గిరి, (4) కంటోన్మెంట్ జనరల్ ఆస్పత్రి, బోలారం, (5) జనరల్ మార్కెట్, బోలారం, (6) ఎడ్వర్డు రోడింగ్‌రూమ్, మేడ్ బోర్డు ప్రదేశములలోని నోటీసు బోర్డులపై ప్రజల సమాచారమునకై ప్రదర్శించబడియున్నది. ఏ వ్యక్తి అయిన తమకు సంబంధించిన అభ్యంతరములు లేక సలహాలను కంటోన్మెంట్ బోర్డుచే పరిశీలించుటకై 8-6-1963 లోపు అందజేయవలెను.

సికింద్రాబాద్ 4-5-63. (సం) ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సికింద్రాబాద్ కంటోన్మెంట్.

రేపు మ॥ 12-30 గం॥

రాయల్‌లో విడుదల

దారాసింగ్ మల్లయుద్ధ ప్రపుణ్యం తిలకించండి.

హన్నా ఫిలిమ్స్ సమర్పించు

"రుస్తుమ్-ఇ-బాగ్‌దాద్"

తా: దారాసింగ్, చంద్రశేఖర్, విజయచౌధరి, షకీలాబాను, భూపాలి, భగ్‌వాన్:
(ప్రిన్స్‌కుమారి: ప్రపంచ మల్లయుద్ధ నిపుణుడు)

దర్శకత్వం: బి. జె. పాటిల్
సంగీతం: ఎస్. దత్త.

-: ఒకే వ్యయం :-

రాయల్ హైదరాబాద్ శుక్ర, శని, ఆది 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30.

మినర్వా సికింద్రాబాద్ శుక్ర, శని, ఆది 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

—ప్రకాశ్ పిక్చర్స్ విడుదల